# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక

పచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 66 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, ఆదివారం 03-05-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




హైదరాబాద్‌లో పవన్ కల్యాణ్ ను పరామర్శించిన సీఎం చంద్రబాబు



పశ్చిమాసియా, ఐరోపాలు ముక్కలయ్యేవి

## భారత్‌లో ఇరాన్ రాయబారి




- మేం యుద్ధాన్ని కోరుకోవడం లేదు, కానీ ఆపాల్సింది వారే
- యుద్ధాన్ని ఆపేందుకు ఇజ్రాయెల్, అమెరికాలపై ప్రపంచ దేశాలు ఒత్తిడి తేవాలన్న ఇరాన్
- యుద్ధం ప్రారంభించిన వారి చేతిలోనే పరిష్కార మార్గం ఉందని వ్యాఖ్య
- అమెరికా, ఇజ్రాయెల్ నిరంతరం దాడి చేయడంతో ప్రతిస్పందించటామని వెల్లడి

అమెరికాతో యుద్ధాన్ని ఇరాన్ కోరుకోవడం లేదని,ఈ ఘర్షణను నివారించేందుకు ఎన్నో ప్రయత్నాలు చేశామని, వారు నిరంతరం దాడులు చేయడంతో తాము ప్రతిస్పందించాల్సి వచ్చిందని భారత్‌లో ఇరాన్ రాయబారి అబ్దుల్ మాజిద్ హకీమ్ ఇలాహీ పేర్కొన్నారు. ఈ యుద్ధాన్ని ఆపేందుకు ఇజ్రాయెల్, - మిగతా 2 లో

## నేను ఇరాన్‌పై యుద్ధం చేయకుంటే పశ్చిమాసియా, యూరప్ ముక్కలయ్యేవి

- ఇరాన్‌పై దాడి చేసి ఆ దేశం అణ్వాయుధాలు తయారు కాకుండా అడ్డుకున్నామన్న ట్రంప్
- అలా చేయకపోయి ఉంటే యూరప్ దేశాలు ముక్కలైపోయేవన్న ట్రంప్
- ఇరాన్ వైమానిక, నౌకాదళాలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయన్న ట్రంప్



తమతో యుద్ధం తర్వాత ఇరాన్ నాయకత్వం బలహీనపడిందని, ఆ దేశ సైనిక సామర్థ్యం గణనీయంగా క్షీణించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు ఫ్లోరిడాలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, - మిగతా 2 లో

## ఆర్టీసీ సిబ్బంది గొడవలు పెట్టుకోవద్దు

పొన్నం ప్రభాకర్ హితవు



- అధికారులు డ్రైవర్లు, కండక్టర్ల పట్ల దురుసుగా ప్రవర్తించవద్దని సూచన
- ప్రయాణికులతో సత్సంబంధాలు కలిగి ఉండాలన్నమంత్రి
- నష్టాల్లో ఉన్న డిపోలు సమీక్షించుకోవాలన్న మంత్రి

ఆర్టీసీ సిబ్బంది గొడవలు పెట్టుకోవడం సరికాదని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. - మిగతా 2 లో

## ఉద్యోగులకు సీఎం రేవంత్

# నాలుగు వరాలు

### పీఆర్సీపై కీలక ఆదేశాలు

- ప్రభుత్వ ఉద్యోగులకు నాలుగు కీలక హామీలు ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి
- జూన్ 1 నాటికి హెల్త్ కార్డులు, 100 రోజుల్లో రూ.6000 కోట్ల బకాయిల చెల్లింపు
- వేతన సవరణపై పీఆర్సీ నివేదికను వెంటనే ఇవ్వాలని ఆదేశాలు
- ప్రభుత్వ నిర్ణయాలతో మే 5న తలపెట్టిన ధర్నాను విరమించుకున్న ఉద్యోగ సంఘాలు
- ఉద్యోగుల సమస్యల పరిష్కారం తమ బాధ్యత అని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి




తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాలుగు కీలకమైన శుభవార్తలు చెప్పారు. ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలతో శనివారం జరిగిన సమావేశంలో వారి దీర్ఘకాలిక

## రేవంత్ రెడ్డి అందుకే కవితతో పార్టీ పెట్టించారు



- కేసీఆర్‌ను కవితతో తిట్టించడానికే టీఆర్ఎస్ పుట్టిందన్న ఎంపీ
- మద్యం పాలసీ కేసులో కవితకు క్లీన్ చిట్ రాలేదన్న బీజేపీ ఎంపీ
- కవిత టీఆర్ఎస్ పార్టీతో ఎవరికీ నష్టం లేదన్న అరవింద్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను తిట్టించడానికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కవితతో పార్టీని పెట్టించారని బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన ఆరోపణలు చేశారు. కవిత - మిగతా 2 లో

# అమెరికాతో మళ్లీ యుద్ధం జరగొచ్చు

## సిద్ధంగానే ఉన్నామన్న ఇరాన్

- ఇరాన్ అమెరికా మధ్య చర్చలు ఒక కొలిక్కి వచ్చే అవకాశం కనిపించడం లేదు
- చర్చలు ఎప్పుడు జరుగుతాయో, అసలు జరుగుతాయో లేదో కూడా తెలియదు
- ఈ ప్రతిపాదనలపై తాను అసంతృప్తితో ఉన్నట్లు ట్రంప్ ప్రకటించారు




ఇరాన్ అమెరికా మధ్య చర్చలు ఒక కొలిక్కి వచ్చే అవకాశం కనిపించడం లేదు. చర్చలు ఎప్పుడు జరుగుతాయో, అసలు జరుగుతాయో లేదో కూడా తెలియదు. ఈ నేపథ్యంలో ఇరు దేశాల మధ్య కాల్పులు విరమణ ఒప్పందం కూడా రద్దు కావొచ్చు. ఇదే జరిగితే, ఇరాన్-- అమెరికా మధ్య మళ్లీ యుద్ధం ప్రారంభం కావొచ్చు. అయితే, ఈ విషయంపై ఇరాన్ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేసింది. ఇరాన్ డిప్యూటీ ఆఫ్ ద మిలిటరీ హెడ్‌క్వార్టర్స్ అధికారి మొహమ్మద్ జాఫర్ అసాది మాట్లాడుతూ, అమెరికా-- ఇరాన్ మధ్య యుద్ధం ప్రారంభం కావొచ్చని అభిప్రాయపడ్డారు. ఇరు దేశాల మధ్య ఒప్పందం విషయంలో అమెరికా అంత ఆసక్తిగా లేదని, దీంతో యుద్ధం తప్పకపోవచ్చని ఆయన అన్నారు. అమెరికా ఇటీవల తీసుకుంటున్న చర్యలు, ప్రకటనలు చూస్తే ద్వైపాక్షిక అంశాలపై అమెరికాకు చిత్తశుద్ధి లేదనే విషయం స్పష్టమవుతోందన్నారు. అమెరికా ఇటీవల చేసిన ప్రకటనలు ముందుగా చమురు ధరలు తగ్గించేందుకేనని, అలాగే వాళ్లు సృష్టించిన గందరగోళాన్ని

## 180కి పైగా సీట్లు గెలుస్తాం



- విజయ్ ముఖ్యమంత్రి అవుతారు: టీవీకే పార్టీ
- విజయ్ దూరదృష్టితో రాష్ట్రాన్ని పాలిస్తారన్న టీవీకే పార్టీ
- ఎన్నికల అనంతరంపొత్తు వార్తలను కొట్టిపారేసిన టీవీకే పార్టీ
- విజయ్ దూరదృష్టితో రాష్ట్రాన్ని పాలిస్తారని వ్యాఖ్య

తమిళనాడు శాసనసభ ఎన్నికల్లో, విజయ్ నేతృత్వంలోని తమ పార్టీ 234 స్థానాలకు గాను 180 నుంచి 200 - మిగతా 2 లో

## రేపు నీట్-యూజీ పరీక్ష

### విద్యార్థులూ... ఇవి గుర్తు పెట్టుకోండి!




పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు పరీక్ష కేంద్రాల వద్ద అమలులో బీఎన్ఎస్ఎస్‌లోని 163 సెక్షన్100 మీటర్ల దూరంలో జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్ల మూసివేత దేశవ్యాప్తంగా రేపు జరగనున్న నీట్-యూజీ పరీక్షకు ఎన్టీఏ అధికారులు ఏర్పాట్లు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేస్తున్నారు. - మిగతా 2 లో

## బెంగాల్‌లో బీజేపీ గెలుస్తుందన్న ఎగ్జిట్ పోల్స్

### స్పందించిన మమతా బెనర్జీ

- ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను తోసిపుచ్చిన మమతా బెనర్జీ
- తృణమూల్ కాంగ్రెస్ 200 సీట్లు గెలుచుకుంటుందని ధీమా



టీఎంసీ కార్యకర్తలపై కేంద్ర బలగాలు దాడులు చేస్తున్నాయని ఆరోపణ పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ విజయం సాధిస్తుందన్న ఎగ్జిట్ పోల్స్ ఫలితాలపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ స్పందించారు. ఎగ్జిట్ పోల్ ఫలితాలను ఆమె తోసిపుచ్చారు. - మిగతా 2 లో

## సింగపూర్ పర్యటనకు ఏపీ బెస్ట్ టీచర్లు

మంత్రి నారా లోకేష్ స్పందన



- శిక్షణ కోసం సింగపూర్‌కు 37 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు
- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సింగపూర్‌లో 5 రోజుల ప్రత్యేక కార్యక్రమం
- ఆధునిక బోధన పద్ధతులపై టీచర్లకు శిక్షణ
- ఉపాధ్యాయులు అభివృద్ధి చెందితే తరగతి గది మారుతుందన్న మంత్రి లోకేష్

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా రాష్ట్ర - మిగతా 2 లో

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# కీలక నిర్ణయం

- ఇకపై వాట్సాప్‌లోనే మెడికల్ కౌన్సిల్ సేవలు
- ఏపీలోని కూటమి సర్కార్ ప్రజలకు మరింత ఈజీగా వైద్య సేవలు
- అందించేందుకు మరో ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది.
- ఆధునిక టెక్నాలజీని వినియోగిస్తూ.. ఏపీ మెడికల్ కౌన్సిల్ సేవలను ఇప్పుడు వాట్సాప్ ద్వారా అందుబాటులోకి తీసుకువచ్చింది.




పూర్తి వివరాల్లోకి వెళ్తే. అందించేందుకు మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ (AMC) సేవలను ఇప్పుడు వాట్సాప్ ద్వారా

## వాణిజ్య గ్యాస్ ధరల పెంపుపై ప్రధాని మోదీపై షర్మిల ఫైర్



- ఎన్నికల తర్వాత ప్రజలపై భారం మోపడం మోదీకి అలవాటు
- ఒకేసారి రూ. 993 పెంచి సామాన్యుల నడ్డి విరిచారని ఆరోపణ
- పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్
- ఈ అద్భుత ఘనకార్యానికి గుర్తుగా దేశంలోని మ్యూజియంలలో మోదీ పేరును సువర్ణాక్షరాలతో రాయించాలి

వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలను భారీగా పెంచడంపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ - మిగతా 2 లో

## సింగపూర్ పర్యటనకు ఏపీ బెస్ట్ టీచర్లు

మొదటిపేజీ తరువాయి - ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 37 మంది ఉత్తమ ప్రభుత్వ ఉపాధ్యాయులను ప్రత్యేక శిక్షణ కోసం సింగపూర్‌కు పంపింది. ఈ బృందం సింగపూర్ పర్యటనకు వెళ్లడం పట్ల విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఉపాధ్యాయులు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సింగపూర్‌లో ఐదు రోజుల పాటు జరిగే ప్రత్యేక శిక్షణా కార్యక్రమంలో పాల్గొంటారు. ఆధునిక బోధన పద్ధతులు, విద్యార్థుల్లో విమర్శనాత్మక ఆలోచనను (క్రిటికల్ థింకింగ్) పెంపొందించడం, విద్యార్థి కేంద్రిత బోధన వంటి అంశాలపై వీరికి లోతైన అవగాహన కల్పించనున్నారు. ప్రపంచ స్థాయి ఉత్తమ విద్యా విధానాలను నేర్చుకుని, వాటిని రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని మంత్రి లోకేష్ వివరించారు. "ఉపాధ్యాయులు అభివృద్ధి చెందితేనే తరగతి గది రూపాంతరం చెందుతుంది" అనే బలమైన ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన తెలిపారు. ఈ అంతర్జాతీయ శిక్షణ ద్వారా ఉపాధ్యాయుల నైపుణ్యాలు మెరుగుపడి, రాష్ట్ర విద్యా వ్యవస్థ మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటుందని లోకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆర్టీసీ సిబ్బంది గొడవలు పెట్టుకోవద్దు

మొదటిపేజీ తరువాయి - ఆర్టీసీ అధికారులు కూడా కిందిస్థాయి డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తించవద్దని అన్నారు. స్నేహపూర్వకంగా ఉండి వారితో పనిచేయించుకోవాలని తెలిపారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, డిపో మేనేజర్లు, ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికులతో సత్సంబంధాలు కలిగి ఉండాలని అన్నారు. ఖమ్మం, మెదక్, నారాయణఖేడ్, బాన్సువాడ, ఇల్లెందు లాంటి కొన్ని డిపోలు ఎందుకు నష్టాల్లో నడుస్తున్నాయో ఆర్‌ఎంలు, డిపో మేనేజర్‌లు సమీక్షించాలని ఆదేశించారు. ఆర్టీసీ యాజమాన్యం సిబ్బంది సమస్యలు సావధానంగా వినాలని సూచించారు. టిక్కెట్లకు సంబంధించి ఏదైనా ఇబ్బందులు, సమస్యలు ఏర్పడితే వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు.

## భారత్‌లో ఇరాన్ రాయబారి

మొదటిపేజీ తరువాయి - అమెరికాలపై ప్రపంచ దేశాలు ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో యుద్ధం లేని, శాంతి లేని పరిస్థితి నెలకొందని అన్నారు. సాధారణ పరిస్థితి నెలకొనాలా, వద్దా అనే విషయం ఈ యుద్ధం ప్రారంభించిన వారి చేతిలోనే ఉందని స్పష్టం చేశారు. ఇరాన్ మాత్రం యుద్ధాన్ని కోరుకోవడం లేదని అన్నారు. అమెరికా, ఇజ్రాయెల్ నిరంతరం దాడులు చేయడంతో తాము ప్రతిస్పందించాల్సి వచ్చిందని అన్నారు. దాడులు చేసే అధికారం వాళ్లకు ఎవరిచ్చారని ప్రశ్నించారు. చర్చల సమయంలోనే సుప్రీం లీడర్ సహా అనేకమంది మరణానికి వారు కారణమయ్యారని మండిపడ్డారు. చిన్నారులు, సామాన్యులను ఎంతో మందిని చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యుద్ధం వల్ల నాలుగు వేలమంది చనిపోగా, 40 వేల ఇరాన్ పౌరులు గాయపడినట్లు చెప్పారు. తమ దేశంలో ఎన్నో మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయని అన్నారు. తాము బేషరతుగా లొంగిపోవాలని వారు చెబుతున్నారని, దానిని అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. ఈ యుద్ధం వల్ల ప్రపంచదేశాలు ఇబ్బంది పడుతున్నాయని అన్నారు. ఇరాన్ ప్రభుత్వాన్ని కూల్చివేయాలనే వారి లక్ష్యం నెరవేరదని వ్యాఖ్యానించారు.

## రేవంత్ రెడ్డి అందుకే కవితతో పార్టీ పెట్టించారు

మొదటిపేజీ తరువాయి - స్థాపించిన 'టీఆర్ఎస్' ప్రభావం కేసీఆర్, కేటీఆర్ పైనే ఉంటుందని అన్నారు. ఇక ఏ పార్టీపై ప్రభావం ఉండదని అభిప్రాయపడ్డారు. కవిత పార్టీకి రేవంత్ రెడ్డి అండ ఉందని ఆరోపించారు. మద్యం పాలసీ కేసులో ఆమెకు క్లీన్ చిట్ రాలేదని గుర్తు చేశారు. ప్రస్తుతం సీబీఐ విచారణ కొనసాగుతోందని తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కవిత టీఆర్ఎస్ పార్టీతో ఎవరి పైనా ప్రభావం ఉండదని అన్నారు. బీజేపీకి మాత్రం మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ నెల 10న తెలంగాణలో మోదీ పర్యటన ఉందని అన్నారు. మోదీ పర్యటనతో కేసీఆర్, రేవంత్ రెడ్డితో పాటు ఆయా పార్టీల్లో వణుకు పుడుతోందని విమర్శించారు. 2028 ఎన్నికలకు నాంది ఈ మోదీ పర్యటన అన్నారు. బీజేపీ ఇప్పటికే దేశమంతా జెండా ఎగురవేసిందని, ఇప్పుడు పశ్చిమ బెంగాల్‌లోనూ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ వరుస విజయాలతో ప్రాంతీయ పార్టీల్లో వణుకు ఖాయమని అన్నారు. బీజేపీ తదుపరి లక్ష్యం తెలంగాణ అన్నారు. ప్రాంతీయ పార్టీల్లో ప్రస్తుతం అభద్రతాభావం నెలకొని ఉందని, మరోవైపు కాంగ్రెస్ పార్టీని ప్రజలు మరిచిపోయారని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెడితే విపక్షాలు వ్యతిరేకించాయని మండిపడ్డారు. దీనితో మహిళ బిల్లుకు ఎవరు వ్యతిరేకమో ప్రజలకు తెలిసిందని అన్నారు. ప్రధాని మోదీకి తెలంగాణ ప్రజలపై అమితమైన ప్రేమ ఉందని అన్నారు.ల

## రేపు నీట్-యూజీ పరీక్ష

మొదటిపేజీ తరువాయి - నీట్ పరీక్ష నేపథ్యంలో పరీక్ష కేంద్రాల వద్ద బీఎన్ఎస్ఎస్‌లోని 163 సెక్షన్ అమలులో ఉంటుంది. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పరీక్ష కేంద్రాల వద్ద ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సెక్షన్ 163 అమలులో ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ మేరకు ఒక పబ్లిక్ నోటీసు విడుదల చేశారు. ఈ నోటీసు ప్రకారం, పరీక్ష కేంద్రానికి 200 మీటర్ల పరిధిలో ఐదుగురు అంతకన్నా ఎక్కుమంది గుమికూడటం నిషిద్ధం. పరీక్ష కేంద్రానికి 100 మీటర్ల పరిధిలోని జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లను మూసివేయాలి. పరీక్ష సజావుగా సాగేందుకు అందరూ సహకరించాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కోరారు. ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం దేశవ్యాప్తంగా జరిగే ఈ పరీక్షకు సుమారు 22.79 లక్షలమందికి పైగా విద్యార్థులు హాజరు కానున్నారు. రేపు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ పరీక్ష కోసం విద్యార్థులు అరగంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి. మధ్యాహ్నం 1.30 గంటలకు పరీక్ష కేంద్రం మూసివేస్తారు. ఆదివారం కొన్ని ప్రాంతాల్లో వర్షం కురిసే అవకాశం ఉన్నందున విద్యార్థులు అందుకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలని ఎన్‌టీఏ ఒక అడ్వైజరీ జారీ చేసింది. అడ్మిట్ కార్డు, ఫొటో గ్రాఫ్ తడిచిపోకుండా ట్రాన్స్‌పరెంట్ పౌచ్‌లు ఉపయోగించాలని సూచించింది.

## బెంగాల్‌లో బీజేపీ గెలుస్తుందన్న ఎగ్జిట్ పోల్స్

మొదటిపేజీ తరువాయి - కౌంటింగ్ ఏజెంట్లతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ, టీఎంసీ తప్పకుండా ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తృణమూల్ కాంగ్రెస్ 200కు పైగా సీట్లు గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఎగ్జిట్ పోల్స్ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాయని, 2021, 2024లోనూ అలాగే చేశాయని అన్నారు. స్టాక్ మార్కెట్‌ను తారుమారు చేయడానికే ఎగ్జిట్ పోల్స్ తప్పుడు ప్రచారాలని ఆరోపించారు. ఇప్పుడు కూడా అదే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. టీఎంసీ కార్యకర్తలపై కేంద్ర బలగాలు దాడులు చేస్తున్నాయని ఆరోపించారు. తమ ప్రభుత్వం వచ్చాక వారి సంగతి చూస్తామని హెచ్చరించారు.

## నేను ఇరాన్‌పై యుద్ధం చేయకుంటే పశ్చిమాసియా, యూరప్ ముక్కలయ్యేవి

మొదటిపేజీ తరువాయి - ఇరాన్‌పై దాడి చేసి ఆ దేశం అణ్వాయుధాలను తయారు చేయకుండా అడ్డుకున్నామని తెలిపారు. ఒకవేళ తాను అలా చేయకపోయి ఉంటే పశ్చిమాసియా, యూరప్ దేశాలు ముక్కలైపోయేవని అన్నారు. ఇరాన్ అనే అందమైన దేశంలోకి వెళ్లి వారి వద్ద అణ్వాయుధాలు లేవని మనం నిర్ధారించుకోవాలని వ్యాఖ్యానించారు. బీ2 బాంబర్లతో వారిని అడ్డుకున్నట్లు చెప్పారు. అమెరికా అలా చేయకపోయి ఉంటే వారి వద్ద అణ్వాయుధాలు ఉండేవని, అప్పుడు ఇజ్రాయెల్, పశ్చిమాసియాతో సహా యూరప్ దేశాలు ముక్కలుగా పేలిపోయి ఉండేవని వ్యాఖ్యానించారు. తమ సైనిక చర్యతో ఇరాన్ నాశనమైందని అన్నారు. వారి వైమానిక, నౌకాదళాలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయని అన్నారు. శాంతిచర్చలు తాను ఆశించినవిధంగా జరగడం లేదని అన్నారు. యుద్ధం కారణంగా చమురు ధరలు పెరిగాయని, యుద్ధం ఆగిపోతే తగ్గుతాయని పేర్కొన్నారు. ఇరాన్ తమతో ఒప్పందం చేసుకోవాలనుకుంటోందని కానీ వారి ప్రతిపాదన సంతృప్తికరంగా లేదని అన్నారు. ఇరాన్‌లో నాయకత్వం విచ్ఛిన్నం అయిందని, అక్కడ నాలుగైదు గ్రూపులు ఉన్నాయని, అందుకే ఒప్పందం విషయంలో గందరగోళం నెలకొందని అన్నారు.

## అమెరికాతో మళ్లీ యుద్ధం జరగొచ్చు

మొదటిపేజీ తరువాయి - తగ్గించేందుకే అని అసాధి అన్నారు. చర్చల విషయంలో అమెరికాకు చిత్తశుద్ధి లేకపోవడంతో అమెరికాతో తమ దేశానికి మళ్లీ యుద్ధం తప్పకపోవచ్చని వ్యాఖ్యానించారు. అందుకే యుద్ధం వచ్చినా ఎదుర్కొనేందుకు తమ సైనిక దళాలు పూర్తి సిద్ధంగా, హై అలర్ట్‌తో ఉన్నాయని తెలిపారు. ఇరు దేశాల మధ్య తాజా చర్చల అంశంలో ఇరాన్ చేసిన ప్రతిపాదనలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తోసిపుచ్చిన సంగతి తెలిసిందే. ఈ ప్రతిపాదనలపై తాను అసంతృప్తితో ఉన్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే ఇరాన్ నుంచి తాజా ప్రకటన వెలువడింది.

# ఉద్యోగులకు సీఎం రేవంత్ నాలుగు వరాలు

మొదటిపేజీ తరువాయి - డిమాండ్లపై సానుకూలంగా స్పందించారు. ఈ నిర్ణయాలతో సంతృప్తి చెందిన ఉద్యోగ సంఘాలు, మే 5న తలపెట్టిన ధర్నాతో పాటు ఇతర నిరసన కార్యక్రమాలను విరమించుకుంటున్నట్లు ప్రకటించాయి. సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలులో ఉద్యోగుల సేవలను సీఎం ఈ సందర్భంగా అభినందించారు.

### జూన్ 1 నాటికి హెల్త్ కార్డులు

ఉద్యోగులందరికీ ఆరోగ్య భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు జారీ చేయాలన్న ప్రతిపాదనకు సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం, జూన్ 1వ తేదీ నాటికి ఈ ప్రక్రియ పూర్తి చేసి కార్డులు అందజేస్తుందని స్పష్టం చేశారు.

### 100 రోజుల్లో రూ.6000 కోట్ల బకాయిల చెల్లింపు

పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిల విషయంలో ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాబోయే 100 రోజుల్లో రూ.6,000 కోట్లను విడుదల చేయనున్నట్లు సీఎం ప్రకటించారు. ఈ నిధులను ఏ ప్రాధాన్యతా క్రమంలో ఎవరికి ముందుగా చెల్లించాలనే నిర్ణయాన్ని ఉద్యోగ సంఘాలకే వదిలివేస్తున్నట్లు ఆయన తెలపడం విశేషం.

### పీఆర్సీ నివేదికపై తక్షణ ఆదేశం

ప్రభుత్వ ఉద్యోగులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న వేతన సవరణ (పీఆర్సీ) అంశంపైనా సీఎం స్పష్టత ఇచ్చారు. పీఆర్సీ నివేదికను తక్షణమే ప్రభుత్వానికి సమర్పించాలని సంబంధిత కమిషన్‌ను ఆదేశించారు. నివేదిక అందిన వెంటనే జీతాల పెంపుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని, ఇందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు 67,760 ఉద్యోగాలను భర్తీ చేసిన విషయాన్ని గుర్తుచేశారు.

### రెండు నెలలకోసారి సమావేశం

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతర సంప్రదింపుల ప్రక్రియను ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం తెలిపారు. ఇకపై ప్రతి రెండు నెలలకోసారి ఉద్యోగ సంఘాలు సమావేశమై, తమ సమస్యలు, ఆందోళనలపై ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించాలని సూచించారు. "ఇది ఉద్యోగ స్నేహపూర్వక ప్రభుత్వం, మీ సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత మాపై ఉంది" అని ఆయన భరోసా ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి నెలా 1వ తేదీన జీతాలు చెల్లించడం, గందరగోళం లేకుండా ఉపాధ్యాయ బదిలీలు చేపట్టడం వంటి చర్యలను ఆయన గుర్తుచేశారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి - అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇకపై ప్రజలు మరియు వైద్యులు 'మనమిత్ర' వాట్సాప్ నెంబర్ 9552300009 ద్వారా ఏపీ మెడికల్ కౌన్సిల్ సేవలను పొందవచ్చు. అయితేఈ సేవలను వినియోగించుకోవాలంటే, వాట్సాప్‌లో 9552300009 నెంబర్‌కి "హాయ్" లేదా "హాయ్" అని మెసేజ్ పంపితే సరిపోతుంది. తరువాత వచ్చే మెనూలో ఆరోగ్య శాఖ ఆప్షన్‌ను ఎంచుకుని ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సేవలను ఈజీగా పొందవచ్చు. ఈ కొత్త విధానం ద్వారా డాక్టర్ల రిజిస్ట్రేషన్ వివరాలు, వారి దరఖాస్తుల స్థితి వంటి కీలక సమాచారం.. ఇప్పుడు మీ మొబైల్ ఫోన్లలోనే అందుబాటులో ఉంటుంది. అంతేకాకుండా రాబోయే **CME (Continuing Medical Education)** కార్యక్రమాలు, క్రెడిట్ పాయింట్ల వివరాలు కూడా ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా తెలుసుకోవచ్చు. ఇక ప్రజలకు మరింత ఉపయోగకరంగా, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న ఓపీ సేవలు, రక్త లభ్యతపై కూడా ఈ వాట్సాప్ సేవ ద్వారా సమాచారం పొందవచ్చు. అంతేకాకుండా హాస్పిటల్స్‌లో మందులు, శస్త్రచికిత్సకు అవసరమైన సామగ్రి లభ్యతపై కూడా సులభంగా ఆరా తీసే అవకాశం కల్పించింది. ఈ విధంగా, వైద్యులు మరియు ప్రజలకు ఒకే వేదికపై అవసరమైన సమాచారాన్ని అందిస్తూ.. పౌరసేవలను మరింత సులభతరం చేసే దిశగా సీఎం చంద్రబాబు సర్కార్ ముందడుగు వేసింది. కాగా ఈ నిర్ణయం డిజిటల్ సేవల విస్తరణలో ఒక ముఖ్యమైన అడుగుగా భావిస్తున్నారు.

# రెండు వారాల పాటు మైదాను తినడం మానేస్తే శరీరంలో జరిగే మార్పులు ఇవే



మనకు తెలియకుండానే రోజువారీ ఆహారంలో భాగమైపోయిన పదార్థం. బ్రెడ్, బిస్కెట్లు, నూడుల్స్, కేకులు, పేస్ట్రీలు వంటి అనేక వంటకాలలో దీన్ని విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. రుచిగా ఉన్నప్పటికీ, ఇందులో పోషకాలు తక్కువగా ఉండటం, జీర్ణక్రియపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉండడంతో, ఆరోగ్య నిపుణులు దీనిని పరిమితం చేయాలని సూచిస్తున్నారు. అందుకే కొందరు కొంతకాలం మైదాను పూర్తిగా మానేసి శరీరంలో వచ్చే మార్పులను గమనిస్తున్నారు. కేవలం రెండు వారాల పాటు మైదా తీసుకోకుండా ఉంటే కొన్ని స్పష్టమైన మార్పులు కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

### జీర్ణ వ్యవస్థకు..

మైదాను ఆహారం నుంచి తొలగించడంతో జీర్ణక్రియలో మెరుగుదల కనిపిస్తుంది. ఫైబర్ లేని మైదా జీర్ణక్రియను మందగింపజేస్తుంది. దానికి బదులుగా సంపూర్ణ ధాన్యాలు, పండ్లు, కూరగాయలు తీసుకుంటే ఉబ్బరం తగ్గి, పొట్ట తేలికగా అనిపిస్తుంది. అలాగే శక్తి స్థాయిలు స్థిరంగా మారుతాయి. మైదాతో తయారైన పదార్థాలు రక్తంలో చక్కెరను వేగంగా పెంచి, వెంటనే తగ్గిస్తాయి. దీంతో అలసట, నీరసం వస్తాయి. మైదా మానేయడం వల్ల ఈ మార్పులు తగ్గి, శక్తి స్థాయి సంతులితంగా ఉంటుంది. ఆకలి కూడా నియంత్రణలోకి వస్తుంది. మైదా ఎక్కువసేపు తృప్తిని ఇవ్వదు కాబట్టి తరచూ తినాలనిపిస్తుంది. కానీ ఫైబర్, ప్రోటీన్ ఉన్న ఆహారం తీసుకుంటే ఎక్కువసేపు నిండుగా అనిపించి అనవసరంగా తినడం తగ్గుతుంది. బరువు నియంత్రణలో కూడా ఇది సహాయపడుతుంది.

### చర్మ సంరక్షణకు..

మైదా పదార్థాల్లో ఎక్కువగా ఖాళీ క్యాలరీలు, చక్కెరలు, కొవ్వు ఉంటాయి. వీటిని తగ్గించడం వల్ల అదనపు క్యాలరీలు తగ్గి, కొంతవరకు బరువు నియంత్రణలోకి వస్తుంది. ఉబ్బరం కూడా తగ్గినట్లు అనిపిస్తుంది. చర్మంపై కూడా స్వల్ప మార్పులు కనిపిస్తాయి. ప్రాసెస్డ్ ఆహారం తగ్గించడంతో శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ తగ్గి, మొటిమలు లేదా చర్మ సమస్యలు తగ్గే అవకాశం ఉంటుంది. మైదా మానేసిన మొదటి రోజుల్లో తినాలనే కోరికలు పెరగవచ్చు. ముఖ్యంగా బ్రెడ్, బేకరీ పదార్థాలు ఎక్కువగా తీసుకునే వారికి ఇది సహజమే. అయితే కొద్ది రోజుల్లోనే శరీరం అలవాటు పడడంతో ఈ కోరికలు తగ్గిపోతాయి. మైదా పిండిని మానేయడం వల్ల ఈ విధంగా మన శరీరంలో అనేక మార్పులు కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

### వీటిని తీసుకోవాలి..

మైదాను మానేటప్పుడు దానికి బదులుగా సంపూర్ణ గోధుమలు, జొన్నలు, రాగులు, ఓట్స్, పప్పులు వంటి పోషకాహారం తీసుకోవడం అవసరం. కేవలం మైదాను మానేయడం సరిపోదు, మొత్తం ఆహార నాణ్యతను మెరుగుపరచడం ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. రెండు వారాల పాటు మైదాను దూరం పెట్టడం ద్వారా శరీరంలో వచ్చే చిన్న మార్పులను గమనించవచ్చు. ఇది కఠిన నియమం కాదు, కానీ మన ఆహారం శరీరంపై ఎలా ప్రభావం చూపుతుందో అర్థం చేసుకునేందుకు మంచి అవకాశమని నిపుణులు సూచిస్తున్నారు.

# అమెరికాలో ఉండలేం.. ఇండియాకు వస్తాం!

విద్య, ఉద్యోగాల కోసం చాలామంది భారతీయులు అమెరికాకు వెళ్తున్నారు. అమెరికన్ డ్రీమ్, వృత్తిపరమైన నైపుణ్యాభివృద్ధి సాధించాలనే తపనతో, ఉత్తమ పనితీరు కలిగిన ఐటీ, ఆరోగ్య సంరక్షణ, కార్మిక నిపుణులుగా రాణిస్తున్నారు. విజయవంతమైన భవిష్యత్తును నిర్మించుకునేందుకు హెచ్1బీ వీసాలను ఉపయోగించుకున్నారు. భారతీయ విద్యార్థులు అమెరికాలోని అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాల్లో చదువుకోవాలనే కోరికతో ఖర్చుకు వెనుకాడకుండా అక్కడికి వెళ్లాలని ప్రయత్నాలు చేస్తుంటారు. కొందరు సఫలమైతే మరికొందరు విఫలమవుతున్నారు. కానీ ఇటీవల భారతీయుల్లో అమెరికా కల చెదిరిపోతున్నది. అమెరికాలో ఉండలేమని, ఇండియాకు తిరిగి వస్తామని చాలామంది చెప్తున్నారు. ఎన్నో కష్టానష్టాలను భరించి అమెరికా వెళ్లిన భారతీయులు అక్కడి స్థానికుల నుంచి అవమానాలు, ఆటంకాలను అధిగమించి, మెరుగైన పనితీరుతో రాణిస్తున్నారు. సముచిత స్థానాన్ని సంపాదించుకున్నారు. అమెరికాలో పారిశ్రామికవేత్తలుగా, వ్యవస్థాపకులుగా టెక్నాలజీ, ఫైనాన్స్, తయారీ రంగాల్లోని సంస్థలకు నాయకత్వం వహిస్తున్నారు. భారతీయ సంతతి కుటుంబాల సగటు ఆదాయం అత్యధికం 119000 అమెరికా డాలర్లు. 2026 నాటికి అమెరికాలో జన్మించిన, అమెరికాకు వలస వెళ్లిన వారు కలిపి 54 లక్షల మంది భారతీయులు నివసిస్తున్నారు. ఇది అమెరికా జనాభాలో 1.5%. సంఖ్యాపరంగా, ఆర్థికపరంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆసియా సమూహాల్లో భారత సంతతి ఒకటి. కాలిఫోర్నియా, టెక్సాస్, న్యూ జెర్సీ, న్యూయార్క్‌లలో భారత సంతతి ప్రజలెక్కువ. అమెరికాలోని వైద్యుల్లో 10% మంది భారతీయులే. అమెరికాలో మన వాళ్లు ఎంతగా రాణించినప్పటికీ వారు చాలా సవాళ్లను ఎదుర్కొంటున్నారు. కార్నెగి నిర్వహించిన సర్వేలో ఆసక్తికరమైన విషయాలు వెల్లడయ్యాయి. అమెరికాను వదలాలని అక్కడి భారత సంతతిలోని 40% మంది కోరుకుంటున్నారని అధ్యయనం వెల్లడించింది. ఒకప్పుడు అమెరికాలో ఉద్యోగం సంపాదించడం, స్థిర నివాసం ఏర్పరచుకోవడం చాలామంది కల, కానీ ప్రస్తుతం ఆ కల చెదిరిపోతున్నది. అగ్రరాజ్యంలో ఉండలేని దుస్థితి నెలకొన్నదని భారతీయుల వేదన. అక్కడి పరిస్థితుల కారణంగా రోజురోజుకు వారిలో ఆందోళన, భయం పెరిగి, భారత్‌కు రావాలని కోరుకుంటున్నారు. అక్కడి రాజకీయ, ఆర్థిక, సామాజిక పరిస్థితులే కారణమని చెప్తున్నారు. యూగవ్, కార్నెగి ఎండోమెంట్స్ సంస్థ 1,000 మంది భారతీయులను సర్వే చేసి అభిప్రాయం సేకరించగా 40% భారతీయ అమెరికన్లు భారత్ వెళ్లిపోతామని వెల్లడించగా, 14% మంది వెళ్లిపోవాలని తరచుగా ఆలోచిస్తున్నామని, 28% మంది అప్పుడప్పుడు అలా అనిపిస్తుందని చెప్పారు. ప్రస్తు తం అమెరికాలో జరుగుతున్న రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వ విధానాలపై అక్కడ ఉన్న భారతీయుల్లో 58% మంది తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. పెరిగిన జీవన వ్యయాన్ని భరించలేకపోతున్నామని 54% మంది తెలిపారు. రోజు రోజుకు వ్యక్తిగత భద్రత కష్టంగా ఉన్నదని 41% చెప్పారు. మొదటిసారి ట్రంప్ అధ్యక్షుడైనప్పుడు అతడు భారతదేశం పట్ల సానుకూలంగా ఉంటారని అక్కడి ఎన్ఆర్ఐలు భావించారు. కానీ రెండోసారి అధ్యక్షుడయ్యాక ఆర్థిక వ్యవస్థ నిర్వహణ, వలస విధానాలు, అంతర్జాతీయ సంబంధాల్లో ప్రభుత్వ నిర్ణయాలు తమకు నచ్చడం లేదని 71% మంది వెల్లడించారు. ట్రంప్ జాత్యహంకార మాటలు మాట్లాడుతూ, అమెరికన్స్ ఫస్ట్ అంటూ, మేక్ అమెరికా గ్రేట్ అగైన్ అని రకరకాలుగా ప్రకటనలు చేస్తూ అమెరికన్లనే కాకుండా అమెరికాలో స్థిరపడిన, పనిచేస్తున్న, చదువుకుంటున్న విదేశీయులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని పలువురు చెప్తున్నారు. ట్రంప్‌కు అమెరికా ప్రజల్లో 38% గా ఉన్న ఆదరణ 30% కి పడిపోయిందని విశ్లేషకులు చెప్తున్నారు. ఇక మరి కొన్ని సంస్థల అధ్యయనంలోనూ (రాయిటర్స్ ఇప్సోస్-35%, ఏపీ-ఎన్‌వోఆర్సీ సెంటర్ ఫర్ పబ్లిక్ అఫైర్స్ రీసెర్చ్-35%, స్ట్రెంత్ ఇన్ నంబర్స్ వెరా సైట్-33%) ట్రంప్‌కు మద్దతు తగ్గుతున్నట్టు వెల్లడయింది. ఇరాన్‌తో యుద్ధం, పడిపోతున్న ఆర్థిక వ్యవస్థల నిర్వహణ, వలసలు వంటి విషయాల్లో ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలకు ప్రజామోదం లేదని పైన పేర్కొన్న 3 సంస్థలు తెలిపాయి. ముఖ్యంగా ఆర్థిక విషయాల్లో అమెరికన్లకు అసంతృప్తి అధికంగా ఉన్నట్టు కనిపిస్తున్నది. అమెరికా ఆర్థిక వ్యవస్థ దారుణంగా ఉన్నదని ఈ వారం ప్రారంభంలో నిర్వహించిన సర్వేలో పాల్గొన్న 70% మంది ప్రజలు తెలిపినట్టు ఏపీ ఎన్‌వోఆర్సీ సంస్థ వెల్లడించింది దేశం సరైన పంథాలో సాగడం లేదని 72% మంది అభిప్రాయపడినట్టు తెలియజేసింది. ఆర్థిక వ్యవహారాల నిర్వహణలో



మార్చి నెలలో ట్రంప్‌కు ఉన్న ప్రజాదరణ 38%, కానీ ఏప్రిల్ నాటికి అది 30%కు పడిపోయింది. జీవన వ్యయం విషయంలో కేవలం 23% మంది మాత్రమే ట్రంప్‌కు అనుకూల, 76% మంది ట్రంప్‌కు వ్యతిరేక అభిప్రాయం చెప్పారు. వీటికి తోడు ఈ మధ్యనే జార్జియా, ఫ్లోరిడా రాష్ట్రాలలో కార్చిచ్చు కమ్మేసింది. భారత్ నుండి అమెరికా వెళ్లే వారిని అన్ని మాఫియా గ్యాంగ్ స్టర్ల కంటే ఎక్కువ నష్టం చేసి, మనల్ని ద్వితీయ శ్రేణి పౌరులుగా చేసి దోచుకొని అమెరికాకు నష్టం కలిగిస్తున్న 'గ్యాంగ్ స్టర్స్ విత్ లాప్టాప్" అని, మైకేల్ శావెజ్ అనే రాజకీయ విశ్లేషకుడు చేసిన పాడ్‌కాస్ట్‌ను ట్రంప్ సొంత సామాజిక మాధ్యమమైన ట్రూత్ సోషల్‌లో రీపోస్ట్ చేశారు. దాదాపు 10 నిమిషాల నిడివిగల వీడియోలో జాత్యహంకారపూరిత వ్యాఖ్యలు చేశారు. తమ పిల్లలు అమెరికాలో పుట్టేలా 9 నెలల గర్భంతో ఉన్న వారిని చైనా/ ఇండియా నుంచి అమెరికాకు తీసుకొస్తున్నారు. ఇక్కడ పుట్టి అమెరికా జాతీయ పౌరులైపోతున్నారు. ఇక్కడ పుట్టిన బేబీకి చట్టబద్ధంగా లభించే పౌరసత్వాన్ని ఆధారంగా చేసుకొని తమ మొత్తం కుటుంబాన్ని భారత్/చైనా నుంచో, భూగోళంపైనున్న మరో నరకప్రాయ దేశం నుంచో ఇక్కడికి తెస్తారు. అందుకే అమెరికా బర్త్ రైట్ సిటిజన్‌షిప్‌లో మార్పులు చేయాలి. అమెరికా రాజ్యాంగాన్ని సవరించాలి అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇక్కడ గమనించవలసిన విషయం ఏంటంటే భావప్రకటనా స్వేచ్ఛ ప్రకారం తన అభిప్రాయాన్ని స్వేచ్ఛగా వెలువరించిన ఒక రాజకీయ విశ్లేషకుని పోస్టును బాధ్యత గల అమెరికా అధ్యక్షుడు రీపోస్ట్ చేయడమంటే ఆ అధ్యక్షుని మదిలో విదేశీయులపై ఉన్న దురభిప్రాయం ఇట్టే తెలిసిపోతుంది. గతంలో నేను భారతీయులకు మద్దతుదారుడుగా ఉండేవాన్ని. అది ఎప్పటివరకంటే శ్వేత జాతీయులకు కాలిఫోర్నియాలో ఉండే హైటెక్ కంపెనీలలో ఒక్క ఉద్యోగం కూడా రావడం లేదని తెలియనంత వరకు. అక్కడ ఉద్యోగం పొందాలంటే భారత్/ చైనా నుంచి వచ్చిన వారై ఉండాలి అనే పరిస్థితి ఏర్పడింది. ఎందుకంటే ఆ కంపెనీల సీఈవోలందరూ కూడా భారత్/చైనా వారే అని ట్రంప్ పేర్కొన్నారు. ఎంతో కష్టపడి ఎన్నో కలలతో అమెరికా వెళ్లిన భారతీయులు ఇలాంటి పరిస్థితులను జీర్ణించుకోలేక చాలామంది స్వదేశానికి తిరిగి రావాలని అనుకుంటున్నారని సర్వేలో తేలింది.

# 180కి పైగా సీట్లు గెలుస్తాం

మొదటిపేజీ తరువాయి - నియోజకవర్గాల్లో విజయం సాధిస్తుందని తమిళగ వెట్రి కళగం (టీవీకే) ఎగ్జిక్యూటివ్ చీఫ్ కోఆర్డినేటర్ కేఏ సెంగొట్టయాన్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏ పార్టీ కూడా మెజారిటీ సాధించదనే పరిస్థితి ఉండదని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి కావాల్సిన స్థానాలు తాము తప్పకుండా గెలుస్తామని, విజయ్ ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. తమ నాయకుడు విజయ్ దూరదృష్టితో పాలన అందిస్తారని పేర్కొన్నారు. 2026 ఎన్నికల విజయం తమకు చారిత్రాత్మకమైనదని అన్నారు. విజయ్ రాత్రనగ, పగలనక కష్టపడ్డారని, ఎన్నో పరీక్షలను ఎదుర్కొన్నారని, మే 4న వచ్చే ఫలితమే సమాధానం చెబుతుందని అన్నారు. ఎన్నికల అనంతరం పొత్తు వార్తలను ఆయన కొట్టిపారేశారు. తమకు స్పష్టమైన మెజారిటీ వస్తుందని తెలిపారు. కాగా, ముఖ్యమంత్రి స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని మెజారిటీ ఎగ్జిట్ పోల్ సర్వేలు తెలిపాయి. అయితే విజయ్ ఈ ఫలితాల అనంతరం కింగ్ మేకర్‌గా నిలుస్తారని టుడేస్ చాణక్య, యాక్సిస్ మై ఇండియా అంచనా వేశాయి. అన్నాడీఎంకే నేతృత్వంలోని ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చే అవకాశం లేదని దాదాపు అన్ని ఎగ్జిట్ పోల్స్ తెలిపాయి. ఈ నేపథ్యంలో, సెంగొట్టయన్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## వాణిజ్య గ్యాస్ ధరల పెంపుపై ప్రధాని మోదీపై షర్మిల ఫైర్

మొదటిపేజీ తరువాయి - షర్మిల, కేంద్ర ప్రభుత్వం మరియు ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఓట్ల కోసం వేషాలు కట్టి, ఎన్నికలు ముగిసిన వెంటనే ప్రజలపై 'బండ బాదుడు' మోపడం మోదీకి అలవాటుగా మారిందని ఆమె ఘాటుగా విమర్శించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత కేంద్రం ఇచ్చిన అతిపెద్ద గిఫ్ట్ ఈ ధరల పెంపేనని షర్మిల ఎద్దేవా చేశారు. వాణిజ్య గ్యాస్ సిలిండర్‌పై ఒకేసారి రూ. 993, 5 కిలోల సిలిండర్‌పై రూ. 549 పెంచిన ఘనత మోదీకే దక్కుతుందని ఆమె అన్నారు. కేవలం ఆరు నెలల్లోనే రూ. 1,513 పెంచడం దేశ చరిత్రలోనే ఇది తొలిసారి అని, ఈ ఏడాదిలోనే ధర 80 శాతం పెరిగిందని ఆరోపించారు. ఈ అద్భుత ఘనకార్యానికి గుర్తుగా దేశంలోని మ్యూజియంలలో మోదీ పేరును సువర్ణాక్షరాలతో రాయించాలని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఈ ధరల పెంపు సామాన్యులకు వాతలు పెట్టడమేనని, బయట తినేవారిపై పెనుభారంగా మారుతుందని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. టీ స్టాల్స్, చిన్న హోటళ్లు నడుపుకునే వ్యాపారుల జీవితాలను అగమ్యగోచరంగా మార్చారని, విద్యార్థులు, వలస కార్మికుల నడ్డి విరిచారని విమర్శించారు. చమురు ధరలు తక్కువగా ఉన్నప్పుడు లాభాలు ఆర్జించిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు ధరలు పెరిగాయని ప్రజలపై భారం వేయడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. పెంచిన ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నట్లు షర్మిల స్పష్టం చేశారు.


# సలాది స్వామి నాయుడు వర్ధంతి సభలో పాల్గొన్న డాక్టర్ చల్లా





**ఆలమూరు,మే 2(అఖండ భూమి న్యూస్):** కొత్తపేటలో సలాది స్వామి నాయుడు (అబ్బాయి కాపు) 22వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కొత్తపేట బస్టాండ్ సెంటర్, బొరుసు వారి సావరం స్వామి నాయుడు విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో బొరుసు వారి సావరం విగ్రహం వద్ద గంథం పళ్లంరాజు,ఆకుల రామకృష్ణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు,కల్వకొలను తాతాజీ చేతులు మీదుగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా స్వామి నాయుడును స్మరిస్తూ ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆపద సమయంలో ఆయన ఇంటి తలుపు తట్టిన వారికి అండగా నిలిచేవారని పేర్కొన్నారు. కాపు సామాజిక వర్గ అభ్యుదయానికి ఎంతో పాటు పడ్డారని సామాజిక వర్గ ఉద్యమ నేతగా ఆయన చేసిన సేవలు మరువలేనివని అక్కడకు విచ్చేసిన నేతలు గుర్తుచేసుకున్నారు.సలాది రామకృష్ణ కార్యక్రమ నిర్వహణలో కంఠంశెట్టి శ్రీనివాస్, బండారు సత్తిబాబు, సంగీత సుభాష్, పాలూరి సత్యానందం, తులా రాజు, గుబ్బల మూర్తి, సలాది బ్రహ్మాజీ (చిన్న),పోతు కాశి (జగ్గంపేట), కంఠంశెట్టి చంటి, బండారు వీరన్న కాపు, సంపతి కనకేశ్వరావు, నల్ల నాయుడు, వాడపల్లి వీరబాబు, పాయసం సతీష్, కొత్తపల్లి సూరిబాబు, ఎలుగుబంట్ల బూరయ్య, సూరపురెడ్డి సుబ్బారావు(జ్యోతి సుబ్బారావు),తదితర కూటమి పార్టీల నేతలు సలాది స్వామి నాయుడు అభిమానులు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నాదెండ్ల భాస్కరరావు కు శ్రద్ధాంజలి ఘటించిన జనసేన ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర



**నర్సీపట్నం మే 02 (అఖండ భూమి న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావుకు జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర శ్రద్ధాంజలి ఘటించారు. హైదరాబాద్ లో ని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ నివాసం వద్ద శనివారం ఏర్పాటు చేసిన నాదెండ్ల భాస్కరరావు పెద్దకర్మకు కార్యక్రమంకు హాజరయ్యారు. ఈ సందర్భంగా భాస్కరరావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ నాదెండ్ల భాస్కర్ రావు ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసిన గొప్ప నాయకుడని, ఆయన రాజకీయ జీవితం ఎంతో మందికి ఆదర్శమని పేర్కొన్నారు. నాలుగు దశాబ్దాలకు పైగా ప్రజా జీవితంలో కొనసాగిన భాస్కరరావు న్యాయవాదిగా రాజకీయవేత్తగా విశేష గుర్తింపు పొందారని పేర్కొన్నారు. విజయవాడ ఈస్ట్, వేమూరు నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యేగా, ఖమ్మం నుంచి ఎంపీగా ప్రజలకు సేవలందించిన ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటని అన్నారు. ప్రజా సమస్యలపై లోతైన అవగాహనతో ఆయన పనిచేసిన తీరు స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ లోటు తీరనిదని, భగవంతుడు కుటుంబ సభ్యులకు ధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు.

# ప్రత్తిపాడు అడిషనల్ కోర్టు ప్రారంభానికి ఏర్పాట్లు పూర్తి

-- పరిశీలించిన రాజమహేంద్రవరం మొదటి అదనపు జిల్లా జడ్జి సునంద

--జూనియర్ సివిల్ జడ్జి ఎల్. గోపీనాథ్



**ప్రత్తిపాడు,మే 02 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు న్యాయవ్యవస్థ అభివృద్ధిలో కీలక ఘట్టంగా అడిషనల్ కోర్టు ప్రారంభానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.శనివారం ఉదయం రాజమహేంద్రవరం గౌరవ మొదటి అదనపు జిల్లా జడ్జి సునంద, జూనియర్ సివిల్ జడ్జి ఎల్.గోపీనాథ్ తో కలిసి ప్రత్తిపాడు కోర్టు ప్రాంగణాన్ని పరిశీలించారు.ఈ నెల 10వ తేదీ ఆదివారం సాయంత్రం 5 గంటలకు గౌరవ హైకోర్టు జడ్జులు బట్టు దేవానంద్,ఆర్. రఘునందనరావు,బి.వి.ఎల్.ఎన్. చక్రవర్తి,జగడం సుమతి, న్యాయపతి విజయ్ చేతుల మీదుగా ప్రత్తిపాడు అడిషనల్ కోర్టు ప్రారంభం కానుంది.ఈ కార్యక్రమానికి సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు బార్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.ఈ పరిశీలన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజాల చిట్టిబాబు,ప్రధాన కార్యదర్శి బొంగులూరి మధుబాబు,ఉపాధ్యక్షురాలు ఆడారి సుగుణ,జాయింట్ సెక్రటరీ గెడ్డం కామేశ్వరరావు,ట్రెజరర్ శ్రీమతి అవసరాల దేవి,లైబ్రరీ సెక్రటరీ లింగంపల్లి శివకుమార్,కార్యనిర్వాహక సభ్యులు శలపాక శివప్రసాద్, బెహరా లక్ష్మీ ప్రసన్న,అలాగే సీనియర్ న్యాయవాదులు కొల్లా వీర్రాజు,అనిసింగరాజు కుక్కుటేశ్వరరావు,రమణం వీర వెంకటరావు,పాలట్ల కాళీప్రసాదరావు,పిల్లి బలరాముడు,కిలపర్తి శ్రీనివాస్,మాదాల మంజూష,రెడ్నం వెంకటరెడ్డి,వనపర్తి మూర్తి తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది కూడా కార్యక్రమంలో పాల్గొని ఏర్పాట్లను సమన్వయంతో పరిశీలించారు.ఈ అడిషనల్ కోర్టు ప్రారంభంతో ప్రత్తిపాడు ప్రాంత ప్రజలకు న్యాయ సేవలు మరింత వేగంగా,సులభంగా అందుబాటులోకి రానున్నాయని న్యాయవాదులు పేర్కొన్నారు.

# ప్రారంభమైన జనగణన ప్రక్రియ ప్రజలు సహకరించాలని విన్నవిస్తున్న అధికారులు



**చిలకలూరిపేట మే 02 (అఖండ భూమి న్యూస్):** 2026-2027 జనగణన ప్రక్రియకు సంబంధించిన సన్నాహాలు మొదలయ్యాయి. దీనికి సంబంధించి శనివారం నాడు15 మరియు 16వ సచివాలయాల పరిధిలోని గాంధీ పేట, సుబ్బయ్య తోట తదితర ప్రాంతాల్లో రెవెన్యూ ఆఫీసర్ మరియు జనగణన సూపర్ వైజర్ పొత్తూరి సుబ్బారావు. క్షేత్రస్థాయిలో జనగణన ప్రక్రియను ఎలా చేపట్టాలి అనే అంశంపై ఎన్యూమరేటర్లకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం జరిగింది, ఈ సమావేశంలో రెండు సచివాలయాలకు చెందిన ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు. వీరు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించాల్సి ఉంటుంది. జనగణన సమయంలో నమోదు చేయాల్సిన వివరాలు, అనుసరించాల్సిన నిబంధనలపై ఆఫీసర్ సుబ్బారావు దిశానిర్దేశం చేశారు.?పట్టణంలోని ప్రజలు ఎన్యూమరేటర్లకు సహకరించి, సరైన వివరాలను అందించి ఈ ప్రక్రియ విజయవంతం అయ్యేలా చూడాలని రెవెన్యూ ఆఫీసర్ పొత్తూరి సుబ్బారావు పుర ప్రజలను కోరారు

# అయ్యా చంద్రబాబు నా ధాన్యం కొనుగోలు చేసి నా బిడ్డ పెళ్లి జరిపించండి..!!

అఖిల భారత ప్రగతి శీల మహిళా సంఘం...!!




**నందికొట్కూరు మే 02 (అఖండ భూమి న్యూస్):** అయ్యా చంద్రబాబు నా ధాన్యం కొనుగోలు చేసి నా బిడ్డ పెళ్లి చేయండి అని అఖిల భారత ప్రగతి శీల మహిళా సంఘం నాయకురాలు అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశాం ఒక్క గింజ కూడా లేకుండా కొనుగోలు చేస్తాం మిల్లర్లను ఒప్పించాం అని ప్రకటనల మీద ప్రకటనలు గుప్పిస్తున్నా ,రైతాంగం చకోర పక్షిలా రోజుల తరబడి కొనుగోలు జరగక నిరీక్షిస్తున్నారని సి.పి.ఐ(ఎం.ఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.హరినాథ్ విమర్శించారు. ఎన్టీఆర్ జిల్లా విసన్నపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో బాణావతు.రాణి భర్త మల్లేశ్వరరావుకు చంద్రు పట్ల పెద్ద తండాలో మూడు ఎకరాల్లో 126 నెంబర్ ధాన్యం పండించటం జరిగింది.సుమారు 280 బస్తాల వరకు ధాన్యం పండింది.18 రోజుల నుండి ధాన్యం ఎండ బెట్టి రైతు భరోసా కేంద్రం చుట్టూ తిరుగుతున్నామని తన గోడు పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేసింది.అకాల వర్షాల వల్ల దాన్యం తడిసే ప్రమాదం ఏర్పడిందని.ప్రభుత్వం వారు కనీసం పట్టాలు కూడ సప్లై చేయలేదని బ్లాక్ మార్కెట్ లో రూ 2,500 చేసే పట్టా రూ 4,500 కొనవలసి వచ్చిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.రాణి కూతురు పెళ్లి పదో తేదీ ధాన్యం అమ్మగా వచ్చిన డబ్బులతో అమ్మాయి వివాహం జరిపించాలని ధాన్యం కొనుగోలు ప్రభుత్వం చేయకపోవడంతో తమ పరిస్థితి ముందు నుయ్య వెనుక గొయ్యగా మారిందని బాణావతు.రాణి కన్నీళ్లు పెట్టుకున్నారు.మిల్లర్లు సరైన సంచులు ఇవ్వటం లేదు సంచి ఖరీదు ట్రావెలింగ్ తో,తరుగు కింద మూడు కేజీల చొప్పున రైతుల నుండి వసూలు చేస్తున్నట్టు తెలుస్తోంది.కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయటమే కాదు తక్షణం రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు జరిగేటట్లు చేయకపోతే రైతాంగ నిరసన రెవిన్యూ అధికారులు ప్రభుత్వం ఎదుర్కోవాల్సి ఉంటుందని డి.హరినాథ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పులగం.వెంకటేశ్వర్ రెడ్డి, దుర్గం.పుల్లారావు, వేముల.బక్కయ్య, పరికళ, కళావతి,మేకల.కుమారి,చాట్ల బాబురావు,తేలేటి. జమలయ్య,భూతం.మారయ్య,భవాని,సీతామాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 140 వ మే డే స్ఫూర్తితో ప్రపంచ కార్మికులందరూ ఉద్యమాలకు సిద్ధం కావాలి ఏ.ఐ.సీ.సీ.టి. యు పిలుపు....!!

సి.పి.ఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి.వెంకటేశ్వర్లు పిలుపు...!!

జూపాడు బంగ్లా మండలంలో ఘనంగా 140 వ మే డే వేడుకలు...!!

నాలుగు లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలి...!!

కాంటాక్ట్,అవుట్ సోర్సింగ్ ఉద్యోగస్తులను రెగ్యులరేషన్ చేయాలి...!!

పని సమయం 8 గంటలకు వరకు కుదించాలి...!!

కనీస వేతనం రూ 36000 వేల ఇవ్వాలి....!!




**నందికొట్కూరు మే 02 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,నందికొట్కూరు పరిధిలోని,జూపాడు బంగ్లా మండలంలో సి.పి.ఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో 140 వ మే డే వేడుకలు ఘనంగా జరిగినవి.మే డే స్ఫూర్తితో కార్మికులు తమ హక్కుల సాధనకై ఉద్యమించాలి- ఏ.సి.సి.టీ.యూ.సీ,సి.పి.ఐ(ఎం.ఎల్)లిబరేషన్ జిల్లా కార్యదర్శి పిక్కిలి.వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు.ప్రపంచ కార్మికుల దినోత్సవం 140వ మే డే వారోత్సవాల్లో భాగంగా శనివారం నాడు జూపాడు బంగ్లా మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ సమావేశానికి వేల్పుల.రానెమ్మ అధ్యక్షతన వహించగా మండల కార్యదర్శి టి.నరసింహులు జెండా ఆవిష్కరించారు.అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన సి.పి.ఐ(ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల దినోత్సవం 140వ మే డే స్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం పోరాడాలని ఆయన పిలుపు నిచ్చారు.అనంతరం ర్యాలీతో బయలుదేరి మార్కెట్ సెంటర్లో ఉన్న జెండా ఆవిష్కరణ సమావేశానికి నవ్వేసాని అధ్యక్షత వహించగా వేల్పుల.ఏసన్న జెండా ఆవిష్కరించారు.అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన సి.పి.ఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే స్ఫూర్తితో కార్మికులు తమ హక్కుల సాధన కోసం వ్యవస్థ పై ఉద్యమాలకు సిద్ధం కావలని అయన పిలుపు నిచ్చారు.జూపాడుబంగ్లా మండలంలో ఘనంగా140 వ మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఎన్నో ఉద్యమాలు త్యాగాల ద్వారా సాధించుకున్న కార్మిక హక్కులను నేడు ప్రపంచీ కరణ చేతుల్లో కీలుబొమ్మగా మారిన ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని వాటి రక్షణ కోసం జరిగే పోరాటంలో కార్మికులంతా ఎర్రజెండా నీడలో ప్రభుత్వాలపై తెగించి పోరాడాలని ఆయన పిలుపు నిచ్చారు సరిగ్గా 140 సంవత్సరాల క్రితం సాధించిన ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేసే పన్నెండు గంటల పని విధానాన్ని తీసుకొచ్చే కుట్ర కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని దానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపు నిచ్చారు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.కేంద్ర ప్రభుత్వ అమలు చేస్తున్న నాలుగు లేబర్ చట్టాలను రద్దు చేయాలని దాని స్థానంలో 29 చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మికులకు కనీస వేతనం రూ36000 ఇవ్వాలని కాంట్రాక్ట్ విధానాన్ని రద్దుచేసి మున్సిపల్ వర్కర్స్,గ్రామపంచాయతీ వర్కర్స్,అంగన్వాడి,అవస్య మధ్యాహ్న భోజనం ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న వారందరినీ రెగ్యులర్ చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రగతి శీల మహిళా సంఘం నంద్యాల జిల్లా నాయకురాలు ఎస్.బి.బి నూర్జహా బీ,లక్ష్మీదేవి,వేల్పుల.రాణమ్మ,నవ్వేసాని,పి.మణికుమారి, శిరీష,సి.పి.ఐ (ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు టీ.నరసింహులు వేల్పుల.ఏసన్న,లింగాల.శ్రీనివాసులు,కాటేపోగు.సోమన్న,రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# లోకేశ్ 100 రోజుల ప్రణాళిక పక్కా కార్యాచరణతోనే 'పది'లో అత్యుత్తమ ఫలితాలు : ప్రత్తిపాటి

పెరిగింది అమరావతి నిర్మాణ ఖర్చు కాదు..వైసీపీ నేతల బుద్ధి మాంద్యం...




**చిలకలూరిపేట మే 02 (అఖండ భూమి న్యూస్):** "పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలు ఏటికేడు గణనీయమైన పురోగతి సాధించడం రాష్ట్ర విద్యావ్యవస్థ పనితీరుకు ప్రత్యక్ష నిదర్శనం. పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్ అందించాలన్నదే విద్యాశాఖ మంత్రి లోకేశ్ జీవితాశయం. తాజాగా విడుదలైన పదోతరగతి ఫలితాలు.. విద్యార్థుల జీవితాలు మెరుగుపరచాలన్న మంత్రి లోకేశ్ మహోన్నత లక్ష్యసాధనలో తొలి విజయాన్ని అందించాయి. సర్కారీ బడులు, అక్కడి మౌలిక వసతులు, విద్యా బోధనపై ప్రజల్లోని అపోహలను తొలగించడంలో లోకేశ్ విజయం సాధించారు. తన ఆలోచనలతో కేవలం 100 రోజుల్లోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలను మెరుగుపరిచారు. కార్పొరేట్ పాఠశాలల్ని తలదన్నేలా తీర్చిదిద్దారు. లీప్ విధానంతో బోధానాంశాలతో పాటు.. బోధనేతర అంశాల్లోనూ అనూహ్య ఫలితాలు వచ్చేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించారు. ప్రభుత్వ పాఠశాలల్ని పేద, మధ్య తరగతి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ నిర్మాణ సముదాయాలుగా మార్చడంలో లోకేశ్ సఫలీకృతులయ్యారు. దినపత్రికల్లో తమ బిడ్డల ఫోటోలు చూసిన తల్లిదండ్రుల అవధుల్లేని ఆనందమే ... లోకేశ్ 100 రోజుల ప్రణాళిక యొక్క అద్భుత ఫలితానికి నిదర్శనం.

**ప్రజల సొమ్ముతో విలాసాలు చేసిన వారు....**

కూటమి ప్రభుత్వంలో అమరావతి నిర్మాణ వ్యయం పెరిగిందంటున్న వైసీపీ ప్రచారం పూర్తిగా అవాస్తవం.. అభూత కల్పనల మయం. పెరిగింది నిర్మాణ ఖర్చు కాదు..వైసీపీ నేతల బుద్ధి మాంద్యం. ఐదేళ్లు రాష్ట్రాన్ని లూఠీ చేసి, ప్రజల సొమ్ముతో విలాసాలు చేసిన వారు నేడు ఏ నిస్సిగ్గుగా ప్రజా రాజధాని నిర్మాణంపై దుష్ప్రచారం చేస్తున్నారు. అమరావతిపై తమ నరనరాన ఉన్న విద్వేషాన్ని, నిత్యం ఏదో విధంగా బయటకు వెళ్లగక్కనిదే వైసీపీనేతలకు నిద్రపట్టదు. రాజధాని పనుల్లో రోజురోజుకీ కనిపిస్తున్న పురోగతిని భరించలేకే వైసీపీ నేతలు మతిలేని నిరాధార ఆరోపణలు చేస్తున్నారు. ఐదేళ్లు ప్రజల సొమ్ముతో విలాసాలు చేసి, మూడుముక్కలాటతో రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసిన వారు, రాజధానిపై మొసలి కన్నీరు కార్చడం హాస్యాస్పదం." అని శాసనసభ్యులు ప్రత్తిపాటి ఒక ప్రకటనలో స్పష్టంచేశారు.

# నిబంధనలు అతిక్రమిస్తే ఎరువుల మరియు విత్తనాల డీలర్ల లైసెన్సు రద్దు" : ఏ డి ఏ యన్. మోహన్ రావు








**గుంటూరు ( ఎబి నెట్వర్క్ ) మే 02 (అఖండ భూమి న్యూస్):** గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలంలో యన్. మోహన్ రావు, సహాయ వ్యవసాయ సంచాలకులు , గుంటూరు వారు మరియు మండల వ్యవసాయాధికారిణి షేక్ . సుగుణ బేగం గారు ఎరువుల మరియు విత్తనాల దుకాణాలను తనిఖీ చేయడం జరిగింది.యన్. మోహన్ రావు ాణూ, గుంటూరు రైతులకు ఎరువులు, విత్తనాలు విక్రయించే విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను ఉల్లంఘిస్తే డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎరువుల డీలర్లు అందరూ తమ దుకాణం వద్ద నిత్యం స్టాక్ వివరాలు, ధరల పట్టికను రైతులకు తెలిసేలా బోర్డు పై ప్రదర్శించాలని ఆదేశించారు. ప్రతి విక్రయం తప్పనిసరిగా ఈ - పాస్ మిషన్ ద్వారా ఆధార్ ప్రామాణికరణతోనే జరగాలని, రైతులకు ఒరిజినల్ బిల్లులు అందజేసి వారి సంతకం లేదా వేలి ముద్ర తీసుకోవాలని సూచించారు. ఖరీఫ్ సీజన్లో యూరియా, డిఎపి ఎరువుల పంపిణీలో ఎటువంటి కొరత లేదని, రైతులు ఆందోళన పడనవసరం లేదని తెలియజేశారు.రైతుల పట్టాదారు పాస్ బుక్ మరియు ఆధార్ పరిశీలించి, నకలు కాపీని సేకరించిన తరువాతే సాగు విస్తీర్ణం వారీగా , పంట వారీగా, విడతల వారీగా ఎరువులను పంపిణీ చేయాలని తెలిపారు.మండల వ్యవసాయాధికారిణి షేక్ . సుగుణ బేగం గారు మాట్లాడుతూ లైసెన్స్ లో పేర్కొన్న అధికారిక గోదాముల్లో మాత్రమే స్టాక్ నిల్వ చేయాలని, తనిఖీ సమయంలో భౌతిక నిల్వ, ఈ - పాస్ స్టాక్ మరియు రిజిస్టర్ నిల్వలు సరి సమానంగా ఉండాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించే డీలర్లపై ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ -1955 మరియు ఫెర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ -1985 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమిస్తే లైసెన్స్ ల సస్పెన్షన్ లేదా రద్దుతో పాటు స్టాక్ ను సీజ్ చేస్తామని తెలిపారు.

# బాల్య వివాహాలపై అవగాహన కల్పించిన ఎంపీపీ గంటిమళ్ళ రాజ్యలక్ష్మి

-- బాలికల భవిష్యత్తుకు దిశానిర్దేశం-కిశోరి వికాశం క్యాంప్ నిర్వహణ

--సిడిపివో పర్వత వెంకటలక్ష్మి





**రౌతులపూడి, మే 02 (అఖండ భూమి న్యూస్):** ఐసిడిఎస్ సీడీపీవో పర్వత వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం రౌతులపూడి మండల ఎంపీడీవో కార్యాలయంలో "కిశోరి వికాసం" సమ్మర్ క్యాంప్లో భాగంగా కిశోరి బాలికల కోసం అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బాలికలకు విద్య ప్రాముఖ్యత,కెరీర్ మార్గదర్శకత్వం,నైపుణ్యాల అభివృద్ధి,వివిధ చట్టాలపై అవగాహన,బాల్య వివాహాల నిరోధం,బాలికల భద్రత,విద్యాప్రోత్సాహం, పోషకాహారం,వ్యక్తిగత పరిశుభ్రత,స్మార్ట్ఫోన్ వినియోగం సైబర్ భద్రత తదితర అంశాలపై వివరించారు.ప్రతి మంగళవారం,శుక్రవారం గ్రామ స్థాయిలో జరిగే సమావేశాల్లో ఏఎన్ఎం,మహిళా పోలీస్,వీవోఏలు ఒక్కో అంశంపై శిక్షణ అందిస్తారని సీడీపీవో పర్వత వెంకటలక్ష్మి తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీమతి గంటిమళ్ల రాజ్యలక్ష్మి మాట్లాడుతూ పిల్లలు ధైర్యంగా ముందుకు వచ్చి తమ సమస్యలను తెలియజేయాలని,బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని సూచించారు.బాల్య వివాహాల వల్ల టీనేజ్ గర్భధారణ జరిగితే ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని హెచ్చరించారు.మాజీ ఎంపీపీ యిటంశెట్టి సూర్యభాస్కర్ మాట్లాడుతూ ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంరక్షణ అధికారి విజయ వివిధ చట్టాలు,హెల్ప్లైన్ నంబర్లపై అవగాహన కల్పించారు.ఎంఈఓ సతీష్బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలను వినియోగించుకుని విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు.ములగపూడి పిహెచ్సీ ఎంపీహెచ్ఈఓ మురళి బాలికల ఆరోగ్యం,పోషకాహారం,రక్తహీనత నివారణ,పునరుత్పత్తి ఆరోగ్యంపై వివరించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సింహాద్రి సూర్యనారాయణ,పసగొడుగుల రమణ,పాపారావు,మహిళా పోలీసులు,అంగన్వాడీ సిబ్బంది,ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

ఆదివారం 03-05-2026

# బాధితులకు సీ.ఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండ నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి...!!




**నందికొట్కూరు మే 02 (అఖండ భూమి న్యూస్):** పేద రోగులకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా ఉంటుందని,సీ.ఎం చంద్రబాబు నాయుడు కూడా పేద రోగులను దృష్టిలో పెట్టుకొని సీ.ఎం రిలీఫ్ కు ఎం.పీగా తాను సిఫారసు చేయగానే అవసరమైన నిధులు విడుదల చేయడం అభినందనీయమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు,లోక్ సభ టీ.డీ.పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి.శబరి అన్నారు.నంద్యాల బొమ్మలసత్రం లోని నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి కార్యాలయంలో ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు అందజేశారు.నంద్యాల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బోరెడ్డి.వెంకట కృష్ణారెడ్డికి రూ.1,51,616 లు,నంద్యాల ఎస్.బి.ఐ కాలనీకి చెందిన శివశంకవ రెడ్డికి రూ132,620లు నంద్యాల పట్టణం నడిగడ్డకు చెందిన ఎస్.మహబూబ్ బాషాకు రూ.35,900 లు,గోస్పాడు మండలం దీబగుంట్లకు చెందిన వై.ఓబులేసుకు రూ.35914 లు,ఆళ్ళగడ్డ నియోజకవర్గం రుద్రవరం మండలం,ఎరగుడిదిన్నె గ్రామానికి చెందిన ఎన్.తిక్క నవసమ్మకు రూ.42000 లు,కొత్తపల్లి మండలం దుద్యాల గ్రామానికి చెందిన ఎం.ననాగ లింగమ్మకు రూ.32,324 లు,నంద్యాల మండలం కానాల గ్రామానికి చెందిన సయ్యద్ షాహిదాకు రూ.30514లు,దొర్నిపాడు గ్రామానికి చెందిన,సి.ఈశ్వరమ్మకు రూ.143490 లు,నంద్యాల నీలివీధికి చెందిన నాగలక్ష్మమ్మకు రూ.60,000లు,కర్నూలు శారదా నగర్ కు చెందిన జి.నార్దినికి రూ.40810 ల సీ.ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎం.పీ డాక్టర్,బైరెడ్డి.శబరి అందజేశారు.మా వినతిని మన్నించి ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు సీ.ఎం రిలీఫ్ ఫండ్ నిధులు వెంటనే విడుదల చేసినందుకు,నిధుల విడుదలకు కృషి చేసిన నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి కి భాధితులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి తదితర టీ.డీ.పీ నాయకులు ఉన్నారు.

# కార్మిక ప్రాణ త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడుకుందాం-సి.పి.ఎం....!!



**నందికొట్కూరు మే 02 (అఖండ భూమి న్యూస్):** బ్రిటిష్ పరిపాలనలో 1886లో అమెరికా లోని చికాగో నగరంలో కార్మికులు పెద్ద ఎత్తున ఎనిమిది గంటల పని విధానం కావాలనీ పోరాడిన సందర్భంలో బ్రిటిష్ ప్రభుత్వము కార్మికులపై పెద్ద ఎత్తున కాల్పులు జరిపిన సందర్భంలో పెద్ద ఎత్తున కార్మికులు ప్రాణాలు కోల్పోయి.ఆ రక్తపు మరకల్లో పుట్టిన ఎర్ర జెండా140వ మే డే ఘనంగా జరుపుకోవడం జరుగుతుందని సి.పి.ఎం మండల కన్వీనర్ ఎం.కర్ణ తెలిపారు.జూపాడు బంగ్లా మండలంలోని పారుమంచాల గ్రామంలో శనివారం రోజు 140 వ మే డే కార్మిక దినోత్సవ ఉత్సవాల సందర్భంగా సి.ఐ.టి.యు జెండా ఆవిష్కరించడం జరిగినది.ఈ సందర్భంగా సి.పి.ఎం మండల కన్వీనర్ ఎం.కర్ణ మాట్లాడుతూ మనలను పాలిస్తున్న మతోన్మాదకేంద్ర బి.జె.పి ప్రభుత్వాం బ్రిటిష్ కాలంలో పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోర్టులుగా విభజించి కొత్త కార్మిక చట్టాలను అమల్లోకి తీసుకురావడం పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశా ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటామని అధికారంలోకి వచ్చిన బి.జె.పి ప్రభుత్వము దేశ సంపాదను కొంతమంది కార్పోరేట్ వ్యక్తులకు దోసి పెడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.దేశ సంపద ప్రజలందరికీ అందే విధముగా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని,నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలని,ఎనిమిది గంటల పని విధానాన్ని కల్పించాలని,కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని,ప్రభుత్వ రంగాలను కాపాడాలని,నిరుద్యోగ లకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,ఉచిత విద్య వైద్యం కల్పించాలని,ఉపాధి శ్రామికులకు 200 రోజులు పని దినాలు కల్పించాలని,రోజు వేతనం పెరిగిన ధరలకు అనుకూలంగా 700 ఇవ్వాలని,నిత్యవసర సరుకుల ధరలు నియంత్రించాలని,ఈ సమస్యల పరిష్కారం కొరకు రాబోయే రోజుల్లో సి.పి.ఎం ప్రజా సంఘాల నాయకత్వాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలలో ప్రజలు ఉద్యమాలకు సంసిద్ధం కావాలని ఆయన పిలుపు నిచ్చారుఈకార్యక్రమంలో పిల్లల ఇస్మాయిల్ ఈశ్వరయ్య,గురు స్వామి,బాలస్వామి,బిలాల్,రాముడు,శ్రీను,బాలం కన్నా తదితరులు పాల్గొన్నారు.

# ఫది పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యా ర్థులు నిరాశ పడవద్దు

## పట్టుదలతో ముందుకు వెళ్ళండి.భవి ష్యత్తులో విజయం వర్తిస్తుంది.

## పత్తికొండ రూరల్ సీఐ పులి శేఖర్



**పత్తికొండ మే 02 (అఖండ భూమి న్యూస్):** పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులు నిరాశ చెందవద్దని,పట్టుదలతో ముందు కు సాగితే భవిష్యత్తులో తప్పకుండా వి జయం సాధిస్తారని పత్తికొండ రూరల్ సీ ఐ.పులిశేఖర్ గౌడ్ సూచించారు.ఇటీవ ల విడుదలైన పది పరీక్షా ఫలితాల నేప థ్యంలో విద్యార్థులకు ధైర్యం చెప్పుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.పదవ త రగతి పబ్లిక్ పరీక్షలో విఫలమవడం జీ వితం అంతమని భావించకూడదని, అ ది కేవలం ఒక దశ మాత్రమేనని ఆయన పేర్కొన్నారు.విజయాన్ని సాధించడానికి అనేక మార్గాలు ఉన్నాయని,ఒకసారి ఫె యిల్ అయినంత మాత్రాన తమసామ ర్థ్యాన్ని తక్కువగా అంచనా వేయవద్దని విద్యార్థులకు సూచించారు.తల్లిదంద్రు లు కూడా పిల్లలను ఒత్తిడికి గురిచేయ కుండా,వారికి మానసిక బలాన్ని ఇవ్వా లని కోరారు.ప్రస్తుతం సమాజంలో పరీ క్షల ఫలితాలపై అధిక ప్రాధాన్యత ఇవ్వ డం వల్ల విద్యార్థులు ఆందోళనకు గుర వుతున్నారని,అలాంటి పరిస్థితుల్లో ఆ త్మవిశ్వాసం కోల్పోకుండా ముందుకు సాగడం చాలా ముఖ్యమని సీఐ.పులి శేఖర్ గౌడ్ తెలిపారు.విఫలం అనేది వి జయానికి తొలి మెట్టు అని గుర్తుంచు కొని,తమ లక్ష్యాలను సాధించడానికి కృ షి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పాఠశాలలు,ఉపాధ్యాయులు, తల్లిదం ద్రులు కలిసి విద్యార్థులకు ప్రోత్సాహం ఇవ్వాల్సిన అవసరం ఉందని,ప్రతి వి ద్యార్థిలో ప్రత్యేక ప్రతిభ దాగి ఉంటుం దని దాన్ని గుర్తించి ప్రోత్సహించాలని అన్నారు. కష్టపడి చదివి,పట్టుదలతో శ్ర మిస్తే రాబోయే రోజుల్లో మంచి ఫలితా లు సాధించవచ్చని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.విద్యార్థులు తమ లక్ష్యా లపైదృష్టి పెట్టి,సమయాన్ని సద్వినియో గం చేసుకుంటూ,నిరంతరం అభ్యాసం కొనసాగిస్తే భవిష్యత్తులో ఉన్నత స్థా యికి చేరుకోవచ్చని సీఐ. పేర్కొన్నారు.

# SSC 2026 పరీక్షా ఫలితాలలో మీనా అకాడమీ విద్యార్థుల ప్రభంజనం





**అమలాపురం మే 02 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన రాజ పరీక్షా ఫలితాల్లో అమలాపురం పట్టణంలోని మీనా అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని అకాడమీ డైరెక్టర్ శ్రీ గెల్లా వెంకటేష్ తెలిపారు.

**టాపర్స్:**

1. అల్లక హరి నాగ కీర్తన -- 594 మార్కులు సాధించి శ్రీ చైతన్య టెక్నో స్కూల్, అమలాపురం బ్రాంచ్-1 స్కూల్ టాపర్గా నిలిచారు.
2. పచ్చిమాల దివ్య సత్యశ్రీ -- 578 మార్కులతో కృష్ణవేణి బాపూజీ స్కూల్లో ద్వితీయ స్థానం పొందారు.

అకాడమీ మొత్తం ఫలితాలు:

- 550ం మార్కులు: 06 గురు విద్యార్థులు
- 500ం మార్కులు: 03 గురు విద్యార్థులు
- 450ం మార్కులు: 06 గురు విద్యార్థులు
- 400ం మార్కులు: 04 గురు విద్యార్థులు

ఈ సందర్భంగా అమలాపురం మండల తహసీల్దార్ శ్రీ వాసా సామ్యూల్ దివాకర్ గారు విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశీర్వదించారు. విద్యార్థుల విజయానికి కారకులైన అకాడమీ ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులను కూడా ఆయన ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో అకాడమీ చైర్‌పర్సన్ శ్రీమతి గెల్లా మీనాకుమారి, సర్పంచ్ శ్రీ నక్కా సంపత్, అడ్వకేట్ పోతుల సుభాష్ చంద్రబోస్, కుంచె బాలకృష్ణ, బొంతు రమణ, గెల్లా బాబి, జె. శ్రీనివాస్, డి. సత్యనారాయణ గార్లతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# కాఫీ తోటలు దగ్ధం



**జి.మాడుగుల, మే 02 (అఖండ భూమి న్యూస్):** జి. మాడుగుల మండలం కుంబిడి సింగి పంచాయతీ, గద్దె రాయి గ్రామస్తులు 1,గొల్లోరి లై కొని 2,పాంగి, దేవయ్య 3, జగ్గం దొర ప్రతాప్ 4,వంతల వీరన్న 5,జగ్గం దొర, రఘు నాథ్ ఐదు గురి కాపీ తోటలు మరియు మిరియాలు తోటలు పూర్తి సుమారు -3 ఎకరాలు ధాటి కాల్చి వేశారు, ఈ మేకరకు స్తానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. ఈ ఘటన కు సంబంధించి ఊర్ల మెట్ట గ్రామస్తులు 1,మాతే రామన్న 2,మాతే బొంజయ్య 3,మాతే బొండ్డన్న ల పై పిర్యాదు చేశారు.వీరు గతంలో కూడ ఇరువర్గాలు గొడవలు పడ్డారు, అయినా కూడ ఊర్లు మెట్ట గ్రామస్తులకు గతంలో కూడా జి. మాడుగుల మండల తహసీల్దార్ వారు కూడా సర్ది చెప్పి గొడవలు పడవద్దు అని సారి చెప్పడం జరిగింది, కానీ సంవత్సరనికి సుమారు రాబడి ఒక్కొక తోట నుండి లక్షల రూపాయలు నష్టపోయాము దీనికి ప్రభుత్వ అధికారులు పర్యటన జరిపి మాకు ప్రభుత్వం నుండి నష్ట పరిహారం అదెలా కృషి చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నాము.

# చట్టాలపై మహిళలకు అవగాహన కల్పించిన ముచ్చుమర్రి ఎస్.ఐ నరేంద్ర



**నందికొట్కూరు మే 02 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,నందికొట్కూరు నియోజకవర్గంలోని పగిడ్యాల గ్రామంలో మహిళల చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించాను.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముచ్చుమర్రి ఎస్.ఐ నరేంద్ర హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి స్థానిక మహిళలు మరియు అంగన్‌వాడీ సిబ్బంది సమావేశం అయ్యారు.అనంతరం ముచ్చుమర్రి ఎస్.ఐ నరేంద్ర మాట్లాడుతూ మహిళల రక్షణ హక్కులు,శక్తి యాప్ వినియోగం,పోస్కో చట్టం,సైబర్ నేరాల నివారణ,డయల్ 100/112 సేవల వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ప్రజలు ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అయన సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పత్తికొండలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వేసవి వాలీబాల్ శిక్షణ శిబిరం ప్రారంభ




**పత్తికొండ మే 02 (అఖండ భూమి న్యూస్):** పత్తికొండలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వేసవి వాలీబాల్ శిక్షణ శిబిరం శనివారం ప్రారంభ మైంది 8సం”నుంచి16 సం’’ వ యస్సుగల బాలబాలికల కోసం నిర్వహి స్తున్న ఈ శిబిరాన్ని ముఖ్య అతిథులు గా పి.వెంకటపతి రాష్ట్ర ట్రైబల్ అడ్వై జర్ కౌన్సిల్ మెంబర్ మరియు సోమ్లా నాయక్ ఎస్సీ,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షు డు సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీ ణ ప్రాంతాల్లోని యువతకు క్రీడల ద్వా రా మంచి అవకాశాలు లభిస్తాయని, చి న్న వయస్సులోనే సరైన శిక్షణ అందితే వారు రాష్ట్ర,జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచగలరని అన్నారు.విద్యతో పా టు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వడం ఎంతో అవసరమని,ఇటువంటి శిబిరాలు పిల్ల లలో క్రమశిక్షణ,ఆత్మవిశ్వాసం పెంపొం దిస్తాయని పేర్కొన్నారు.ఈ శిక్షణ శిబి రానికి రాష్ట్ర స్థాయి రిఫరీ శిక్షకుడిగా వ్యవహరిస్తూ,పాల్గొనే విద్యార్థులకు వా లీబాల్‌లో ప్రాథమిక నైపుణ్యాలు,ఆట నియమాలు మరియు ఆధునిక తంత్రా లు బోధించనున్నారు.ఈ కార్యక్రమంలో వాలీబాల్ కోచ్ ధనుంజయ్,మక్తుమ్ పి ఈటి అంబోజీరావు సీనియర్ వాలీబా ల్ ప్లేయర్ నాయకులు,తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.శిబిరం ద్వారా ప్రతిభావం తులైన క్రీడాకారులను గుర్తించి,వారికి ఉన్నత స్థాయి పోటీలలో పాల్గొనే అవ కాశాలు కల్పించడమే లక్ష్యంగా నిర్వా హకులు తెలిపారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు పెంచాలి.బీజేపీ డిమాండ్






**పత్తికొండ మే 02 (అఖండ భూమి న్యూస్):** పత్తికొండ మండలంలో గ్రామపంచా యతీ సిబ్బంది,కార్మికుల సమస్యలపై భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం మండల అధ్యక్షుడు కరణం నరేష్ ఆధ్వర్యంలో డిఎల్ పివో, గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా అసెంబ్లీ కో-కన్వీనర్ గోవర్ధన్ నాయుడు మాట్లా డుతూ,గ్రామపంచాయతీ కార్మికులు చాలీచాలని జీతాలతో తీవ్ర ఇబ్బందు లు ఎదుర్కొంటున్నారని, వారికిచ్చే జీ తాలు వారు చేసే పనికి ఎంత మాత్రం సరిపోవడంలేదని వారి కుటుంబాలు ఇ బ్బందులు పడుతున్నారని కావున వారి జీతాలు పెంచాలని ఆవేదన వ్యక్తం చేశా రు.తక్కువ జీతాలు,సమయానికి చెల్లిం పులు లేకపోవడం,పెండింగ్ బకాయిలు వంటి సమస్యలతో కార్మికులను ఆర్థికం గా కుదేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్మికుల కు కనీస వేతనాలు అమలుచేయాలని, ప్రతి నెల నిర్దిష్ట తేదీలో జీతాలు చెల్లిం చే విధానం తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈపీఎఫ్, ఈఎస్ఐ,వంటి సౌక ర్యాలు కల్పించి కార్మికులకు భద్రత క ల్పించాలని కోరారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్క రించకపోతే భారతీయ జనతాపార్టీ ఆ ధ్వర్యంలో భారీ స్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్య క్రమంలో బీజేపీ అధికార ప్రతినిధి హో సూరు బ్రహ్మయ్య,కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దండి మల్లికార్జున, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి రామాం జనేయులు,కిసాన్ మోర్చా జిల్లా ఉపా ధ్యక్షుడు సీసీ రంగన్న, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి రాంపల్లి రంగయ్య, ఓబీ సీ మోర్చా మండల అధ్యక్షుడు రవీంద్ర, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మాలే ఖరి వీరేష్, భగవాన్ రావు ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు హరీష్ నాయక్, అ డ్వకేట్ లక్ష్మీనారాయణ,యువమోర్చా నాయకులు బాబ్జిగౌడ్,మండల కార్యద ర్శి నరసింహులు,కర్ణం చంద్ర.బిజెపి కా ర్యకర్తలు గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# పెద్దాపురం నవోదయకు ఒమ్మంగి శ్రీ భారతి విద్యానికేతన్ నుండి ఇద్దరు విద్యార్థులు ఎంపిక

## --రెండో విడతలో నాగ శ్రీవల్లి,వీర శ్రీ నితిన్ లకు సీట్లు

## -- అభినందించిన కరస్పాండెంట్ సుంకర వీరబాబు





**ప్రత్తిపాడు, మే 02 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలోని శ్రీ భారతి విద్యానికేతన్ విద్యా సంస్థ మరోసారి తన విద్యా ప్రతిభను చాటుకుంది.ఈ ఏడాది ఆరో తరగతి ప్రవేశాల రెండో విడత ఎంపికల్లో ఉత్తరకంచి గ్రామానికి చెందిన శీరం నాగ శ్రీవల్లి,ఒమ్మంగి గ్రామానికి చెందిన కందా వీర శ్రీ నితిన్ పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయ ఆరో తరగతి ప్రవేశానికి ఎంపికైనట్లు స్కూల్ కరస్పాండెంట్ సుంకర వీరబాబు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను కరస్పాండెంట్ సుంకర వీరబాబు ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.వారి కృషి,గురువుల మార్గదర్శకత్వం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని ఆయన పేర్కొన్నారు.ఇక మొదటి విడతలోనే శ్రీ భారతి విద్యానికేతన్ నుంచి ముగ్గురు విద్యార్థులు జవహర్ నవోదయ సీట్లు సాధించడం జరిగింది.వరుసగా రెండు విడతల్లోనూ సీట్లు సాధిస్తూ ఆరో తరగతి ప్రవేశాల్లో పాఠశాల తన ప్రతిభను చాటుకుంటోంది.మొత్తంగా శ్రీ భారతి విద్యానికేతన్ విద్యార్థులు సాధిస్తున్న ఈ విజయాలు గ్రామీణ ప్రాంత విద్యా ప్రతిభకు నిదర్శనంగా నిలుస్తూ,పాఠశాల ప్రతిష్టను మరింత పెంచుతున్నాయి.

అఖండ భూమి

ఆదివారం 03-05-2026

## లోకేష్ రాకతో విద్యా వ్యవస్థలో సరికొత్త అధ్యాయం ఎమ్మెల్యే యరపతినేని



**మాచవరం మే 02 (అఖండ భూమి న్యూస్):** విద్యాశాఖా మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు తీసుకున్నాక.అక్కడ జరుగుతోంది కేవలం ఒక మార్పు కాదు, ఒక విప్లవం. భవిష్యత్ తరానికి అందించబోయే అద్భుతమైన వరం అని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. పిడుగురాళ్ల టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థుల కష్టాలకు, తల్లిదండ్రుల కన్నీళ్లకు చెక్ పెడుతూ, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ సరికొత్త చరిత్రను సృష్టించారు. "100 రోజుల ప్రణాళిక" ద్వారా ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించారు. పాఠశాలల అభివృద్ధి కోసం ఆయన పడిన తపన, వేసిన వ్యూహాత్మక ప్రణాళికలు నేడు అద్భుత ఫలితాలను ఇస్తున్నాయి. గత ఏడాది టెన్త్ ఫలితాలలో ఉన్న ఉత్తీర్ణత శాతం 81.1% కాగా, ఈ ఏడాది అది 85.25% కు పెరిగింది. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఉత్తీర్ణత 72.8% నుంచి 78.39% కు పెరగడం ఆయన కృషికి సజీవ సాక్ష్యం. గతంలో ఫస్ట్ పేజీలో కేవలం కార్పొరేట్ స్కూళ్ల ప్రచారాలు మాత్రమే కనిపించేవి, కానీ ఈ రోజు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తమ అద్భుతమైన ప్రతిభతో ఫ్రంట్ పేజీలో నిలిచారు. 12 మంది పేద విద్యార్థినులు, తమ కష్టానికి, పట్టుదలకు నిదర్శనంగా, 596/600 మార్కులు సాధించి చరిత్ర సృష్టించారు. ఈ విజయం వెనుక కేవలం మార్కులు మాత్రమే లేవు, ప్రతి విద్యార్థి, ప్రతి తల్లిదండ్రుల కల ఉందని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు

## గండేపల్లి లో స్పౌస్ పెన్షన్లను పంపిణీ చేసిన గ్రామతెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లం రెడ్డి రామకృష్ణ





**కాకినాడ జిల్లా గండేపల్లి మే 02 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి గ్రామంలో స్పౌస్ పెన్షన్లను తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేశారు. గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ చేతుల మీదుగా ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇటీవల మరణించిన దేవళ్ళ సుబ్బారావు పెన్షన్‌ను ఆయన సతీమణి దేవళ్ళ సావిత్రి కి, పేరూరి సత్యనారాయణ గారి పెన్షన్‌ను ఆయన సతీమణికి దుర్గా భవాని కి అందజేశారు. ఈ సందర్భంగా బొల్లంరెడ్డి రామకృష్ణ మాట్లాడుతూ, టీడీపీ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తుందని, కుటుంబ పెద్దను కోల్పోయిన వారికి వచ్చే నెలలో వెంటనే స్పౌస్ పెన్షన్ అందించడం జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలను అన్ని విధాల ఆదుకుంటున్నారని భర్త కోల్పోయిన వారికి ఈ పెన్షన్ ఎంతో ఆసరాగా నిలుస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంపాటి రాజు, ఆళ్ల సత్తిబాబు, ఇప్పెర్ల సురేష్, వెంపాటి రాంబాబు, ఉండవిల్లి రాధాకృష్ణ, యడ్ల తాతారావు, పంచాయతీ సెక్రెటరీ ఫణీంద్ర కుమార్, సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ రాజీ తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ప్రభంజనం... ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా జగ్గంపేట మే 02 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం ఇ ర్రిపాక ఎమ్మెల్యే స్వగృహంలో గొల్లలగుంట ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతిలో అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను తీసుకుని ఉపాధ్యాయ బృందం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ టెన్త్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సాల్వాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన అన్ని సౌకర్యాలతో, ఉత్తమ విద్యతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ప్రభంజనం సృష్టించారని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారధ్యంలో 595 మార్కులు సాధించిన విద్యార్థులు 13 కాగా 590 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు 200 మంది అని ప్రతిభావంతులైన, పట్టభద్రులైన టీచర్లతో, అత్యాధునిక సౌకర్యాలతో అత్యుత్తమ ప్రమాణాలతో మన ప్రభుత్వ పాఠశాలలు, టెన్త్ రిజల్ట్ ఆఫ్ ఫస్ట్, పర్ఫామెన్స్ లో బెస్ట్ అని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు.

## గొల్లలగుంట హై స్కూల్ విద్యార్థిని రాయుడు లావణ్య శ్రీ వీర వెంకట సౌమ్య కి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఘన సన్మానం



**కాకినాడ జిల్లా జగ్గంపేట మే 02 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం గొల్లలగుంట హై స్కూల్‌లో చదువుతూ 552 మార్కులతో పాఠశాలకే ప్రథమ స్థానం సాధించిన రాయుడు లావణ్య శ్రీ వీర వెంకట సౌమ్య ని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ శనివారం ఇర్రిపాకలోని తన స్వగృహంలో ఘనంగా సన్మానించారు. లావణ్య శ్రీ వీర వెంకట సౌమ్య గొల్లలగుంట గ్రామ టిడిపి యువనేత రాయుడు వీరబాబు కుమార్తె. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని లావణ్య శ్రీ ప్రథమ స్థానం సాధించడం అభినందనీయమన్నారు. పట్టుదల, కృషి ఉంటే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా అత్యుత్తమ ఫలితాలు సాధించగలరని, లావణ్య శ్రీ వీర వెంకట సౌమ్య అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు బోధించే పాఠాలను శ్రద్ధగా విని ప్రతి విద్యార్థి క్లాస్ ఫస్ట్ కోసం ప్రయత్నించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం లావణ్య శ్రీకి శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గొల్లలగుంట గ్రామ పెద్దలు, హై స్కూల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిన్నెల్లి సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో అంకురార్పణ కార్యక్రమం





**మాచవరం మే 02 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం పిన్నెల్లి గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం పోలం నిర్మాణం కొరకు శనివారం రాత్రి గ్రామస్తులందరూ దంపతులు సమేతంగా పీటల మీద కూర్చొని అంకురార్పణ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఆలయ పూజారులు ప్రత్యేక హోమగుండం ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ దేవాలయాన్ని తిరిగి పున నిర్మాణం చేపట్టేందుకు శాస్త్రవేత్తంగా పూజా కార్యక్రమాలు చేసి విగ్రహాలను దేవస్థానాన్ని తొలగించనున్నారు. కోట్లాది రూపాయలతో దేవాదాయ శాఖ మరియు గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సహకారంతో ఈ దేవస్థానం త్వరలో నూతన రంగులు దిద్దుకోబోతుంది

## ప్రధాన మంత్రి నరేంద్ర.మోడీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి-డి.హరినాథ్ విజ్ఞప్తి...!!

సి.పి.ఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.హరినాథ్ డిమాండ్...!!

నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి....!!

కనీస వేతనం రూ 36 000 వేల రూపాయలు ఇవ్వాలి...!!

పని సమయం పది గంటల నుండి ఎనిమిది గంటల వరకు తగ్గించాలి...!!

కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులను రెగ్యులరేషన్ చేయాలి...!!

మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కొనసాగించాలి....!!




**నందికొట్కూరు మే 02 (అఖండ భూమి న్యూస్):** ఎన్టీఆర్ జిల్లా విసన్నపేటలో స్థానిక బస్టాండ్ సెంటర్లో సి.పి.ఐ(ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ కార్యాలయం వద్ద ఏ.ఐ.సి.సి.టీ.యూ జెండాను140 వ మే డే వారోత్సవాల్లో భాగంగా జెండా ఎగుర వేయడం జరిగింది.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.హరినాథ్ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర. మోడీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని విజ్ఞప్తి చేశారు.నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని కోరారు.స్కీం వర్కర్స్ అందరినీ పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.మహిళా ఉద్ధారకుడుగా చెప్పుకునే మోడీ మహిళలకు నెలసరి సందర్భంగా మూడు రోజుల సెలవులు మంజూరు చేయాలని కోరారు.చికాగో సాక్షిగా సాధించుకున్న ఎనిమిది గంటలకు10 గంటలకు పెంచుతూ చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలను వ్యతిరేకించాలని ఈ కార్పోరేట్లకు సేవ చేయటమేనని డి.హరినాథ్ అన్నారు.రాష్ట్రంలో మహిళల భద్రత కరువైన వేళ నైట్ షిఫ్ట్ లో కూడా మహిళలు పనిచేయాలని చెప్పటం దారుణం అన్నారు.గ్రామీణ పేదలకు జీవనోపాధి కల్పించే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం యధా విధిగా కొనసాగించాలని,200 రోజుల పని దినాలు దినసరి వేతనం రూ 700 ఇవ్వాలని అయ్యర్లా కార్యదర్శి దుర్గం.పుల్లారావు కోరారు.నోయిడా కార్మికులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని వారందరినీ బే షరతుగా విడుదల చేయాలని ఏ.ఐ.సి.సీ .టి.యు రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు టి.అరుణ డిమాండ్ చేశారు.మధ్యాహ్న భోజన ఏజెన్సీల ను రద్దు చేసి స్మార్ట్ కిచెన్ ల పేరుతో ప్రైవేట్ ఏజెన్సీలకు దారా దత్తం చేయాలనుకునే చంద్రబాబు విధానాలను ఎదిరించాలని ఏ.ఐ.సి.సి.టీ.యు కార్యదర్శి వేముల.బక్కయ్య కోరారు.ఈ కార్యక్రమంలో చాట్ల.బాబురావు,భవాని,సీతామాలక్ష్మి భూతం.మారయ్య,తేనేటి.జమలయ్య,పుల్లారావు,యేసు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 8వ తేదీన సీతారామాంజనేయ స్వామి వారి దేవస్థానంలో జీవ ధ్వజ స్తంభ ప్రతిష్ట



**మాచవరం మే 02 (అఖండ భూమి న్యూస్):** మాచవరం లోని పద్మశాలి సంఘం వారి కోట్ల బజార్ సెంటర్లో గల సీతారామాంజనేయ స్వామి వారి దేవస్థానంలో ఈనెల 8వ తేదీన జీవ ధ్వజస్తంభం మరియు ప్రసన్నాంజనేయ స్వామి వారి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కమిటీ శనివారం తెలిపారు. ఆలయ పూజారి కృష్ణ కాంత్ ఆధ్వర్యంలో ఈనెల 8 శుక్రవారం ఉదయం 9:30 నిమిషాలకు ఈ పున ప్రతిష్టా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు పద్మశాలి సంఘం వారందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ కోరారు ఇప్పటికే దేవాలయానికి ప్రత్యేక నూతన రంగులు ఏర్పాటు చేశారు అలాగే ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నామన్నారు

## గొలుగొండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ లో అంగన్వాడి ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానం

-ఈనెల 5నుండి 15వ తేదీ వరకు కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలి. సిడిపివో శ్రీగౌరి



**గొలుగొండ మే 02 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడి పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సిడిపివో శ్రీగౌరీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గొలుగొండ, నాతవరం మండలాల్లో మొత్తం 4 అంగన్వాడి కార్యకర్తలు, 25 ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయని వెల్లడించారు. అర్హత కలిగి ఆసక్తి ఉన్న అదే గ్రామానికి చెందిన వివాహిత మహిళలు ఈ నెల 5వ తేదీ నుండి 15వ తేదీ సాయంత్రం వరకు దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. అభ్యర్థులు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు జత చేసి గొలుగొండ ఐసిడిఎస్ కార్యాలయంలో నేరుగా లేదా రిజిస్టర్ పోస్టు ద్వారా దరఖాస్తులు అందజేయవచ్చని తెలిపారు. ఖాళీల వివరాల ప్రకారం అంగన్వాడి కార్యకర్త పోస్టులు గొలుగొండ మండలంలోని కొంగసింగి-2, పాకలపాడు-1, అలాగే నాతవరం మండలంలోని గునుపూడి-1లో ఉన్నాయి. ఆయా పోస్టులు గొలుగొండ మండలంలోని కొంగసింగి-2, సుద్దలపాలెం, రామచంద్రపురం, పొగచెట్లపాలెం, ఎర్రన్నపాలెం, నిమ్మగడ్డ, దోనిపాలెం, సితకండి, అప్పన్నపాలెం గ్రామాల్లో ఉండగా, నాతవరం మండలంలోని విబి అగ్రహారం, గునుపూడి-1, మన్యపురట్ల-2, గునుపూడి-2, సరుగుడు-2, ఏకే అగ్రహారం, గొల్లపేట, పార్వతీపురం, కె.దద్దుగుల, కొత్త సిరిపురం, మానసపల్లి, రామన్నపాలెం, కృష్ణాపురం, డి.అగ్రహారం, కె పి అగ్రహారం, అచ్చంపేట గ్రామాల్లో ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు గొలుగొండ ఐసిడిఎస్ కార్యాలయాన్ని సంప్రదించాలని అధికారులు సూచించారు.

## పాయిజన్ సేవించి యువకుడు మృతి



**జి.మాడుగుల మే 02 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని లువాసింగే గ్రామానికి చెందిన జర్ర పెంకి (18) పాయిజన్ సేవించి మృతిచెందిన ఘటన చోటుచేసుకుంది. తల్లి మందలించడంతో వారం క్రితం విషం తీసుకున్న యువకుడు అపస్మారక స్థితికి చేరుకున్నాడు. కుటుంబ సభ్యులు తొలుత జిల్లా ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో విశాఖపట్నం కేజిహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు. కుమారుడి మృతితో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రెండు నెలల శిశువు మృతి



**జి.మాడుగుల మే 02 (అఖండ భూమి న్యూస్):** జి.మడుగుల మండలంలో పసికందు మృతి చెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది మండలంలోని బీరం పంచాయతీ బుడ్డా పుట్టు గ్రామానికి చెందిన ముర్వల ఇంద్ర మచ్చ కొండమ్మ దంపతులు మొదటి సంతానం రెండు నెలల బాబు శ్వాస సంబంధ సమస్యతో శనివారం మృత్యువాత పడ్డాడు గత నెల 26న శిశువును తీసుకొని భర్తతోపాటు పుట్టింటికి వెళ్లారు. ఈ క్రమంలో శిశువుకు శ్వాస అందక ఇబ్బంది పడుతూ మృత్యువాత పడిందనీ కుటుంబ సభ్యులు తెలిపారు ఆసుపత్రికి తరలించే క్రమంలో శిశువు మృతి చెందిందని కన్నీరు మున్నీరుగా విలపించారు.

## మూడు గంటల్లోనే మిస్సింగ్ బాలికను గుర్తించిన ఎస్సై లక్ష్మీకాంతం

పోలీసుల వేగవంతమైన స్పందనకు ప్రశంసలు



**ప్రత్తిపాడు, మే 02 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో ధర్మవరం గ్రామానికి చెందిన 16 సంవత్సరాల బాలిక తల్లిదండ్రులు మందలించడంతో ఆవేదనకు గురై మే 1,శుక్రవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో ఇంటి నుండి వెళ్లిపోయింది.ఈ విషయంపై బాలిక తల్లిదండ్రులు మే 2 మధ్యాహ్నం ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేయగా ఎస్సై లక్ష్మీకాంతం తక్షణమే స్పందించి మిస్సింగ్ కేసు నమోదు చేశారు.తదుపరి అత్యంత చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై లక్ష్మీకాంతం పోలీస్ సిబ్బందితో కలిసి బాలిక స్నేహితులు,బంధువులను సమగ్రంగా విచారించి,కేవలం మూడు గంటల వ్యవధిలోనే బాలిక ఆచూకీని గుర్తించి సురక్షితంగా ఆమె తల్లిదండ్రులకు అప్పగించారు.ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మీకాంతం చూపిన చురుకుదనం,బాధ్యతాయుత వైఖరి పట్ల స్థానికులు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు.పిల్లలతో ప్రేమగా మాట్లాడి వారి సమస్యలను అర్థం చేసుకోవాలని,ఏవైనా ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్న వెంటనే పోలీసులను సంప్రదించాలని ఎస్సై లక్ష్మీకాంతం సూచించారు సూచించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎరిక్షన్ బాబు

విద్యార్థుల విజయమే భవిష్యత్‌కు బలమైన పునాది



**పెద్దారవీడు మే 02 (అఖండ భూమి న్యూస్):** పెద్దారవీడు మండలం తోకపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ పరపతి సంఘం సొసైటీ డైరెక్టర్ ఉప్పలపాటి చిన్న శేషయ్య భార్య సుబ్బమ్మల కుమారుడు ఉప్పలపాటి పవన్ కళ్యాణ్ విత్ మౌనిక లా వివాహం ఇటీవల జరిగింది. శనివారం యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు తోక పల్లి గ్రామానికి వెళ్లి నూతన వధూవరులని ఆశీర్వదించారు. శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో 466/470 మార్కులతో జిల్లాలో మొదటి స్థానం,రాష్ట్రంలో రెండవ స్థానం సాధించిన ప్రతిభావంతుడు ఉప్పలపాటి ప్రవీణ్ కుమార్ ను యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అభినందించి ప్రోత్సాహకంగా పదివేల రూపాయలు బహుమతిగా అందజేశారు.ఉప్పలపాటి ప్రవీణ్ కుమార్ మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.ప్రతిభను ప్రోత్సహించడం, విద్యార్థులకు తోడుగా నిలవడం మన అందరి బాధ్యత అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాటి యేసయ్య, కే అనిల్ కుమార్, ఎన్ శీను, ఎన్ వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

కళాశాల ప్రిన్సిపల్ ఏ వాణి



**యర్రగొండపాలెం మే 02 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సంక్షేమ బాలుర ప్రతిభ కళాశాలలో 2026-2027 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం ఆన్లైన్ ద్వారా కూడా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఏ వాణి ఓ ప్రకటనలో తెలిపారు.శనివారం ఆమె మాట్లాడుతూ మా కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సిఇసి, గ్రూపులు ఉన్నాయని చెప్పారు.పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.ఎస్టి, పిటిజి, ఎస్సీ,బిసి,ఓసి, సామాజిక వర్గాలకు చెందిన మార్కాపురం,ప్రకాశం,గుంటూరు,పల్నాడు,బాపట్ల పలు జిల్లాలకు చెందిన విద్యార్థులు మాత్రమే అర్హులు అని చెప్పారు.వివరాల కొరకు 9441409877,7013736246, 9666841931,9133829704 పలు నెంబర్లకు సంప్రదించగలరు. ప్రవేశకాలకు చివరి తేదీ ఈనెల 20వ తేదీ వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు అని చెప్పారు.

## హెల్మెట్ ధరిస్తేనే ప్రాణ రక్షణ-సిఐ ఎన్ రమేష్

రోడ్డు ప్రమాదాల ఫోటోలను చూపిస్తూ అవగాహన కార్యక్రమం



**కాకినాడ, మే 02 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ టౌన్ హాల్ సెంటర్‌లో ట్రాఫిక్ 1సిఐ ఎన్ రమేష్ ఆధ్వర్యంలో శనివారం ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో గతంలో జరిగిన రోడ్డు ప్రమాదాల ఫోటోలను ప్రదర్శిస్తూ హెల్మెట్ ప్రాముఖ్యతను వాహనదారులకు వివరించారు.హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులకు రూ.1,000 జరిమానా విధించాల్సిన స్థానంలో వారికి కొత్త హెల్మెట్లు కొనిపించి తలపై ధరింపజేసి అవగాహన కల్పించడం ప్రత్యేకంగా నిలిచింది.సిఐ ఎన్ రమేష్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,ట్రిపుల్ రైడింగ్,బైక్ స్టంట్స్,మైనర్ డ్రైవింగ్ చేయరాదని సూచించారు.సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం,రాష్ డ్రైవింగ్ వల్ల ప్రమాదాలు అధికమవుతున్నాయని హెచ్చరించారు.రెడ్ సిగ్నల్ వద్ద స్టాప్ లైన్ వెనుక వాహనాలు ఆపాలని ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే ఆటోమేటిక్ ఫైన్ జనరేషన్ సిస్టమ్ ద్వారా ఈ-చలానాలు విధించబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ఐ సత్యనారాయణతో పాటు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## జి మాడుగుల సి ఐ గా బాధ్యతలు చేపట్టిన లక్ష్మణరావు కు ఘన సన్మానం



**జి మాడుగుల మే 02 (అఖండ భూమి న్యూస్):** జి మాడుగుల పోలీస్ స్టేషన్లో సి ఐ గా బాధ్యతలు చేపట్టిన లక్ష్మణరావును కలిసిన జి వ ా డ ా ు గ ా ు ల మత్స్యమాడుగులమ్మ తల్లి జాతర ఉత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మత్స్యరాస రామరాజు ,గసాడి రెడ్డి బాబు, ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ జిమాడుగుల పోలీస్ స్టేషన్లో నూతన బాధ్యతలు చేపట్టిన సిఐ లక్ష్మణ్ రావు ని కలిసి దుస్సాలువతో సన్మానించడం జరిగిందని, రేపు 3 4 5 వ తేదీ లలో జరుగు మాడుగులమ్మ జాతర కార్యక్రమాలకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాతర కార్యక్రమాలను జరిపించాలని కోరారు, ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐ లక్ష్మణరావు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలకు ఎలాంటి విగాతం కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లతో శాంతి భద్రతల నడుమ అమ్మవారి ఉత్సవాలను పర్యవేక్షిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు మత్స్యరాస వెంకట గంగరాజు (బుజ్జి), ఎస్ నాగబ్బాయి పాల్గొన్నారు.

అఖండ భూమి

ఆదివారం 03-05-2026

# చెంచు గిరిజన హక్కులను కాపాడాలి ఇష్టకామేశ్వరి.. నివాసముంటున్న చెంచుల సమస్యలు ఫారెస్ట్ అధికారులు పరిష్కరించాలి ఆందోళన చేసిన చెంచులు





**నక్కంటి శ్రీశైలం మే 02 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం జిల్లా నక్కంటి రేంజ్ పరిధిలో ఇష్టకామేశ్వరి దేవాలయం గూడెంలో చెంచు గిరిజనులు వారి సమస్యలు ఫారెస్ట్ అధికారులు పరిష్కరించకపోవడంతో ఇష్టకామేశ్వరి గేటు దగ్గర వారి సమస్యల పరిష్కారం పై ధర్నా చేపట్టినట్టు వారు మీడియాకుతెలిపారు . ఇష్టకామేశ్వరి నక్కంటి వి టి డి ఏ పరది ఏ ప్రెసిడెంట్ చెవుల గంగన్న మాట్లాడుతూ నల్లమల్ల అడవుల్లో ఇష్టకామేశ్వరి దేవాలయం దగ్గర దాదాపు 100, సంవత్సరాలకు పైగా ఈ అడవిలో మా పూర్వీకుగా లు మేము నివాసం ఉంటున్నామని ఇక్కడ ఒక ఇష్టకామేశ్వరి దేవాలయం అమ్మవారికి మేమే పూజలు చేస్తున్నామని రోడ్లు లేనప్పుడు భక్తులు కు మేమే అమ్మవారి దేవాలయంలో దర్శనాలు గత రాజుల నుంచి కూడా మేము మా తాత తండ్రుల నుండి అమ్మవారి కి సేవచేసుకోవడం జరుగుతుంది కాలక్రమమైన ఫారెస్ట్ అధికారులు గేటు. ఏర్పాటు చేశారని అక్కడి నుంచి 30 రూపాయలు నుంచి టికెట్ తో లోపలికి పంపించారని ఇప్పుడు మా చెంచు లకి అన్యాయం జరగడంతో మేము అనేక ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని మా చెంచు లు రాష్ట్రవ్యాప్తంగా అందరం కలిసి ఫారెస్ట్ ఉన్నతాధికారుల దృష్టికి మా సమస్యలను అమ్మవారి కి గేటు సమస్యను మినిస్టర్ పవన్ కళ్యాణ్ దగ్గరకు మేము తీసుకువెళ్లి పక్క ప్రణాళికతో ఫారెస్ట్ అధికారులు ఏం చేస్తున్నారో ఎలా ఈ సంక్షోభావాన్ని నిర్ణయిస్తున్నారో పూర్తిగా వివరిస్తాం ఫారెస్ట్ అధికారులు మాపై బెదిరింపులు మానుకుంటే చాలా మంచిది మమ్మల్ని బెదిరిస్తే మేము చావు కైనా సిద్ధమే అని తెలిపిన ఇష్ట కామాక్షి గూడెం వ్యక్తులు సరాసరి మీరు 1000 రూపాయలు టికెట్ వసులు చేస్తున్నారు భక్తుల వద్ద నుండి మరి ఈ కొత్త పద్ధతి 1500 ఎందుకు వచ్చింది అంటే మీ స్వలాభాల కోసమేనా ఈ విషయాన్ని బహిర్గతము చేశారా ఫారెస్ట్ అధికారులు ఏది ఎక్కడ ఉన్నా ఏమి చేసినా మీ సలహాలు మీరే చేస్తున్నారు తప్ప చెంచు గిరిజనులకు న్యాయం అంటూ జరగట్లేదని అని చెంచుగిరిజల్లు వాపోతున్నారు ఈ విషయం నిజమా కాదా అనే విషయాన్ని ఫారెస్ట్ రేంజ్ అధికారులు భక్తులకు తెలుపవలసిన అవసరం ఎంతైనా ఉంది గతంలో జీపుల వారికి ఎక్కువ అవకాశం ఇచ్చారు ఫారెస్ట్ అధికారులు దానితోనే గొడవ అయిందని చెప్పవచ్చు ఇప్పుడు ఆ పరిస్థితి లేదు ఏదైతే ఫారెస్ట్ అధికారులు నియమించిన ప్రకారంగానే మేము ఇష్ట కామాక్షి అమ్మవారి ఆధ్వర్యంలో మాకు కూడా ఫారెస్ట్ అధికారుల ఆదేశాల మేరకు మేము కూడా కొన్ని కమాండర్ జీపులు కొనుక్కున్నాం లోపలికి ఎంటర్ కావాలి వేరే వాళ్ళవి ఎందుకు అనుమతి ఇస్తారు మీ ఫారెస్ట్ కు సంబంధించిన చెంచు గిరిజన కుటుంబాల వారికి అవకాశం ఇస్తే బాగుంటుందని చెంచు గిరిజన కుటుంబాలు ఓ ప్రమిదల్లాగా వెలుగుతాయి కదా ఈ విషయము ఫారెస్ట్ అధికారులు గమనించక ఓడిపోతున్నారని భక్తులు. ఫారెస్ట్ ఉన్నతాధికారులు. జంగిల్ సఫారీ పేరు మీద టికెట్లు శిఖరం దగ్గర నుండి సపరేట్ కౌంటర్ పెట్టి టికెట్లు ఇస్తున్నారు అయితే మేము ఇష్టకామేశ్వరి దర్శనానికి తీసుకెళ్లడానికి మాకు కేవలం నాలుగు వేల రూపాయలు మా జీపులోకి ఇస్తున్నారు. దేవాలయం మాది మేము ఫారెస్ట్ స్కూల్ దగ్గర కూలిగా పనిచేస్తున్నాము విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పుడు ఈ టికెట్ డబ్బుల్లో సగభాగం మీ చెంచు గుడాల అభివృద్ధి కోసం ఖర్చు పెడతామని చెప్పారు కనీస మౌలిక సదుపాయాలు మాకు తాగడానికి నీళ్లు గాని వైద్యం గాని ఎటువంటి సదుపాయాలు కల్పించకపోగా మాపై ఆంక్షలు విధిస్తూ మమ్ములు ఇబ్బందులు పెడుతున్నారు. మా చెంచు గిరిజన పిల్లలు ఎవరైతే అధికారులతో మాట్లాడితే ఉద్యోగాల్లో తొలగించడం. మీరు గేటు దగ్గర నుంచి వెళ్ళకూడదని కాంక్షలు విధిస్తున్నారు. నెలకు 30 లక్షల రూపాయలు జంగిల్ సఫారీ పేరు మీద మా కులదైవని ఇష్టకామేశ్వరి దేవాలయం నుండి వసూలు చేస్తున్నారు. కనీసం మాకు త్రాగేందుకు నీరు కానీ వైద్యం కానీ ఇష్టకామేశ్వరి టికెట్ల ద్వారా వచ్చే డబ్బుతో మాకు ఎందుకు సదుపాయాలు కల్పించట్లేదు దేవాలయం దగ్గర దాతలు ఇచ్చిన సందా తో వచ్చిన భక్తులకు భోజన సదుపాయాలు మేమే ఏర్పాటు చేస్తున్నాం తాగడానికి మంచి నీళ్లు లేకపోతే పక్కనే ఉన్న కుంటలో తెచ్చి వంట చేసి వారికి ఇస్తున్నాము ఆ నీళ్లు తాగిన యాత్రికులకు మాకు స్వరాలు విశ్వ జ్వరాలు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి కాబట్టి తక్షణమే ఫారెస్ట్ శాఖ అధికారులు బోరు కి అనుమతులు ఇవ్వాలి మీ దగ్గర ఉన్న డబ్బులతో బోర్లు ఏర్పాటు చేయవలసిందిగా గూడెం చెంచులు గిరిజన లు కోరడం జరుగుతుంది

# పశ్చిమ బెంగాల్ లో రాబోయేది బిజెపి ప్రభుత్వం

## నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 02 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణలో ప్రధాని మోడీ పర్యటన పక్కా పొలిటికల్ అని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. శనివారం కామారెడ్డి బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 5 రాష్ట్రాల ఎన్నికల ఫలితాల అనంతరం మొట్టమొదటి సారిగా తెలంగాణాలో ప్రధాని మోడీ పర్యటించడం ప్రతిపక్ష పార్టీలలో హాట్ చర్చకు దారి తీసిందన్నారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో బీజేపీ గెలవబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఎప్పుడో మర్చిపోయారని, ఇక రీజనల్ పార్టీలలో అందరికి అభద్రతభావం, వణుకు మొదలైందన్నారు. వెస్ట్ బెంగాల్ లో రీజనల్ పార్టీగా ఎదిగిన ప్రాంతంలో మమతా బెనర్జీని ఓడించడం డిఫరెంట్ లెవల్ అని పేర్కొన్నారు. అక్కడ గెలిచిన పార్టీ ఎక్కడైనా గెలుస్తుందని చెప్పారు. తెలంగాణలో రూ.7823 కోట్ల వ్యయంతో చేపట్టిన పనులకు ప్రధాని మోడీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు తెలిపారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో రూ.2360 కోట్లతో ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ పనులకు శంకుస్థాపన, ఇతర రాష్ట్రాల నుంచి మహాబుబ్ నగర్ 161 నేషనల్ హైవేపై 4 లైన్ల రహదారి పనులకు రూ.3175 కోట్లు, అమృత్ భారత్ పథకం కింద రూ.40 కోట్లతో ఆధునికరించిన రెండు రైల్వే స్టేషన్లు, రూ.200 కోట్లతో వరంగల్ లో నిర్మించిన పిఎం మిత్ర టెక్స్ టైల్ పార్కు, రూ.611 కోట్లతో నిర్మించిన రైల్వే టెర్మినల్స్, రూ.1243 కోట్లతో కాజీపేట-విజయవాడ వరకు 3 లైన్ల రైల్వే పనులకు ప్రధాని మోడీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నట్టు ఎంపీ వివరించారు. అనంతరం హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో సుమారు 3 లక్షల మందితో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో పాల్గొంటారని పేర్కొన్నారు. తెలంగాణలో మోడీ పర్యటనతో కేసీఆర్, రేవంత్ రెడ్డిలతో పాటు ప్రాంతీయ పార్టీల వెన్నులో వణుకు మొదలవుతుందన్నారు. ఈ పార్టీలన్నీ పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటేసి భవిష్యత్తులో వారి సమాధిని వారే తవ్వుకున్నారన్నారు. వచ్చే 17 వ లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లును పాస్ చేయిస్తామని, ఎవరు వ్యతిరేక ఓటు వేసిన ఆగదన్నారు. అయితే మెజారిటీ 543 ఉంటుందా.. 800 ఉంటుందా.. 700 ఉంటుందా అనేది చెప్పలేమన్నారు. గడిచిన పార్లమెంట్ సమావేశాల్లో ఎవరు ఏమిటో, ఏ పార్టీ వ్యతిరేకమో బట్టబయలైందన్నారు. తెలంగాణలో పురుడు పోసుకున్న టిఆర్ఎస్ పార్టీ ఎవరిపై ప్రభావం చూపదన్నారు. పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆమె తండ్రి, అన్న చేసినవన్ని బయటపెడుతుందన్నారు. లిక్కర్ స్కాములో ఎవిడెన్స్ లేవని మాత్రమే కోర్టు చెప్పిందన్నారు. ఆ కేసులో సిబిఐ ఎంటరైందని పేర్కొన్నారు. ఎవిడెన్స్ లేవని చెప్పినంత మాత్రాన స్కామ్ జరగలేదని కాదన్నారు. కల్వకుంట్ల కుటుంబంలో ఎవరు సుద్దపూసలు లేరని ఎద్దేవా చేశారు. కవిత టిఆర్ఎస్ పార్టీకి సీఎం రేవంత్ సపోర్టు ఉందని తెలిపారు. అంతిమంగా అది బీజేపీకి ప్లస్ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజు లు, బాణాల లక్ష్మారెడ్డి, నరేందర్ రెడ్డి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను హరిస్తున్న 4 లేబర్ కోడ్ ల రద్దుకై 'మేడే స్ఫూర్తితో పోరాడుదాం


## 8 గంటల పని దినాన్ని రక్షించుకుందాం

## సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు చల్లూరి దేవదాస్




**బెల్లంపల్లి మే 02 (అఖండ భూమి న్యూస్):** 140వ మే డే సందర్భంగా బెల్లంపల్లిలోని తాళ్ళగురిజాల ప్రైమరీ హెల్త్ సెంటర్ వద్ద తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి మౌలాలి సిఐటియు జెండా ఎగరవేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చల్లూరి దేవదాస్ విచ్చేసి అయన మాట్లాడుతూ. కేంద్రంలోని మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం అధికారానికి వచ్చిన 2014 నుండి నేటి వరకు కార్మిక వ్యతిరేక విధానాలను నిసిగ్గుగా అమలు చేస్తున్నదన్నారు.కార్పొరేట్ల ప్రయోజనాల కోసం వంద సంవత్సరాల క్రితం నుండి బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను తుంగలో కలిపి వేసి 4 లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందన్నారు.ప్రపంచ కార్మిక వర్గంతో పాటు భారత కార్మిక వర్గం ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న 8 గంటల పని విధానం,సమ్మె హక్కులను కార్మికులను అవసరాలను అనుగుణంగా జీతభత్యాలు సంక్షేమ పథకాలు లాంటివి కోల్పోవాల్సి వస్తున్నదన్నారు.కార్మిక చట్టాల స్థానంలో లేబర్ కోడ్ వచ్చాయిని,మళ్ళీ బ్రిటిష్ కాలం నాటి ఆటవిక పరిస్థితులు తలెత్తుతున్నాయన్నారు.ఆనాడు 8 గంటల పనితనం కోసం ఏదైతే 1886 చికాకు అమరవీరుల త్యాగాల స్ఫూర్తిగా తీసుకొని మళ్ళీ 14ా మేడే స్ఫూర్తితో మెడికల్ రంగంలో పనిచేస్తున్న కార్మికులు సిద్ధం కావాలని అయన పిలుపునిచ్చారు.గ్రామాల్లో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు కనీస వేతన 26,000 చెల్లిస్తూ,మెడికల్ రంగంలో పనిచేస్తున్న వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ దాగం శ్రీకాంత్,ఆటో యూనియన్ నాయకులు ఒద్ది రవీందర్,మున్సిపల్ నాయకులు రత్నం దేవరాజ్,మమత,యశోద, నర్మదా,బాయమ్మ,లక్ష్మి,కవిత, రాజేశ్వరి,పద్మ,కమల,నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# హార్ట్ బ్రేకింగ్: మరణంలోనూ బిడ్డను వదలని తల్లి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 02 (అఖండ భూమి న్యూస్):** ఎంపీలోని జబల్పూర్లో జరిగిన పడవ ప్రమాద దృశ్యాలు గుండెలను పిండేస్తున్నాయి. నదిలో పడవ మునిగిపోతున్న సమయంలో ఓ తల్లి తన నాలుగేళ్ల కొడుకును కాపాడటానికి ప్రయత్నించినా ఇద్దరూ ప్రాణాలు కోల్పోయారు. సహాయక చర్యల్లో ఆ తల్లి మృతదేహం తన బిడ్డను గట్టిగా హత్తుకుని ఉన్న స్థితిలో కనిపించింది. ఊపిరి ఆగిపోతున్నా కొడుకుని మాత్రం వదల్లేదు. మరణంలోనూ వీడని ఆ తల్లి ప్రేమ రెస్క్యూ టీము సైతం కన్నీరు పెట్టించింది.

# ఏపీకి జీఎస్టీ ఆదాయం రూ.3,797 కోట్లు




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 02 (అఖండ భూమి న్యూస్):** ఎస్.జీఎస్టీ సెటిల్మెంట్ తర్వాత ఏప్రిల్ నెలలో ఏపీకి 3797 కోట్ల జీఎస్టీ ఆదాయం వచ్చింది. గత ఏడాది ఇదే నెలతో పోలిస్తే 38% మేర ఆదాయవృద్ధి నమోదుచేసింది. ఎసీఎస్టీ సెటిల్మెం ట్ కు ముందు ఏపీ ఆదాయం 1602 కోట్లుగా ఉంది. సెటిల్మెంట్ తర్వాత ఏపీ ఆదాయం 2195 కోట్లు. ఎసీఎస్టీ సెటిల్మెంట్ తర్వాత అన్ని రాష్ట్రాల ఆదాయం సగటున 40% పెరగ్గా, తెలుగు రాష్ట్రాల్లో మాత్రం ఆలోపే ఉంది. ఏప్రిల్లో దేశవ్యాప్తంగా జీఎస్టీ స్థూలవసూళ్లు రూ.2,42,702కి చేరాయి. గత ఏడాది ఏప్రిల్తో తో పోలిస్తే ఇది 8.7% అధికం. రిఫండ్ల (31,793 కోట్లు) తర్వాత నికర జీఎస్టీ వసూళ్లు 2,10,909 కోట్లుగా తేలింది. గత ఏడాది కంటే ఇది 7.3% ఎక్కువ.

# 3వరోజు కొనసాగిన ఉచిత కంటి వైద్య శిబిరం




**పత్తికొండ మే2 అఖండ భూమి న్యూస్:** ప్రపంచాన్ని చూడాలన్న కంటి చూపే ప్ర ధానమని తిరుపతి సిమ్స్ ఆస్పత్రి కార్డి యాలజిస్ట్ డాక్టర్ పి.రామారావు తెలిపా రు.శనివారం పత్తికొండ ప్రభుత్వ జూని యర్ కళాశాలలో పూర్వ విద్యార్థులు, యువస్పందన సొసైటీ ఆధ్వర్యంలో 3వ రోజు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వ హించారు.చెన్నై శంకర నేత్రలాయ కంటి ఆసుపత్రి,బెంగళూరు చిట్టెం హనుమా న్ ప్రసాద్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన "ఉచిత కంటి వైద్య శిబిరాన్ని" తి రుపతి స్విమ్స్ కార్డియాలజిస్ట్ డాక్టర్ రా మారావు పరిశీలించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.చెన్నై శంకర నేత్రాలయ ఆసుపత్రి వారు అత్యాధుని క పరికరాలతో కంటివైద్య పరీక్షలు ని ర్వహిస్తున్నారని తెలిపారు.ప్రతి ఒక్కరు ఉచిత కంటివైద్య శిబిరాన్ని సద్వినియో గం చేసుకోవాలని కోరారు.అనంతరం ప్ర భుత్వ జూనియర్ కళాశాల1976 మొ దటి బ్యాచ్ పూర్వ విద్యార్థులు సింగరి శివయ్య,కిష్టప్ప ప్రజలకు అన్నదాన కా ర్యక్రమం నిర్వహించారు.ఉచిత కంటి వై ద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు బెంగ ళూరు వాసవి అన్నదాన ట్రస్టు నిర్వాహ కులు సీతారామ్ మజ్జిగ పంపిణీ చేశా రు.ఉచిత కంటి వైద్య శిబిరంలో దాదా పు145 మందికి వైద్య పరీక్షలు చేశామ ని శంకర నేత్రాలయ ఆసుపత్రి కోఆర్డినే టర్స్ అరులు,నీరంజాన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అడ్వ కేట్ సురేష్ కుమార్,లెక్చరర్ వీరేశప్ప, యువస్పందన సొసైటీ అధ్యక్ష, ఉపాధ్య క్షులు సురేంద్ర,లక్ష్మన్న,సెక్రటరీ నాగరా జు,సభ్యులు రమేష్,గిరి,రహిమాన్, జి లాన్,రాజేశ్వరి,వాలంటీర్లు,ఆసుపత్రి సి బ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న 88 కేజీల గంజాయి పట్టివేత

## ఇద్దరు ముద్దాయిలు అరెస్టు. కారు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం



**కొయ్యూరు, అల్లూరి జిల్లా మే 02 (అఖండ భూమి న్యూస్):** అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారి నుంచి 88 కేజీల గంజాయి తో పాటు కారు స్వాధీన పరచుకున్నట్టు కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాసరావు, మంప ఎస్ ఐ శ్రీనివాస్ లు తెలిపారు.ఈ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కొయ్యూరు మండలం శివారు భూధరాళ్ళ గ్రామ శివారులో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా తమకు అందినా ముందస్తు సమాచారం మేరకు ఆ రూట్ లో తనిఖీ చేస్తుండగా టీ ఎన్ 09 బి ఎస్ (9491) గల కారుతో ఇద్దరు వ్యక్తులు సుమారు 88.74 కేజీల గంజాయి నీ తరలిస్తూ పట్టుబడినట్టు సి ఐ తెలిపారు. జి. మాడుగుల మండలం బీరం గ్రామానికి చెందిన సామారెడ్డి చందుబాబు(,21) ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంఎం బీజాపూర్ తాలూకా ఉన్నావ్ జిల్లా మొకం గ్రామానికి చెందిన శివాంగ్ దీక్షిత్ అనే వ్యక్తులు తమకు పట్టుబడినట్టు ఎస్ ఐ శ్రీనివాస్ తెలిపారు. ఒరిస్సా రాష్ట్రంలో నుండి ఈ గంజాయి తరలిస్తున్నట్టు తెలిపారు. ఎన్ డి పి ఎస్ చట్టం సెక్షన్ 20(బి)!!(సి) 25 8(కల్) ప్రకారం కేసు నమోదు చేసి నిందులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు ఎస్ ఐ శ్రీనివాస్, సి ఐ శ్రీనివాసరావు లు తెలిపారు. జిల్లా పరిధిలో గంజాయి అక్రమ రవాణా పై జీరో టాలరెన్స్ పాలసీ అమలు చేస్తున్నామని , ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు హెచ్చరించారు.

# సకాల జనులందరికి సంక్షేమ పథకాలు : ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ..

## ప్రజల ఫిర్యాదులను స్వీకరించి, సమస్యలను పరిష్కరించాలి..

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లక్ష్యం ..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 02 (అఖండ భూమి న్యూస్):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కామారెడ్డి నియోజకవర్గ స్థాయి సమావేశంలో ముఖ్య అతిధులుగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ హాజరుయారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఇప్పటి వరకు అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు లబ్దిదారుల వివరాలు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంఘ్వాన్ , ఆడియో గిరి , మున్సిపాల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి , జిల్లా గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్లు లక్ష్మి, రాజు, నియోజకవర్గ సర్పంచిలు, జిల్లా అధికారులు, తతిదారులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న మార్కెట్ ఏర్పాటు చేయాలి : కొమ్ము గణేష్..!!




**ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం మే 02 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా చండూరు మండలంలోని రైతులు పెద్ద ఎత్తున మొక్కజొన్న పంటను పండిస్తున్నప్పటికీ,సరైన మార్కెట్ సౌకర్యాలు లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు..రైతులు తమ పంటను తక్కువ ధరలకు దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది..ఇది రైతుల ఆర్థిక పరిస్థితిని మరింత దిగజారుస్తోంది..అందువల్ల, మా ప్రాంతంలోనే తక్షణమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రం/మార్కెట్ను ఏర్పాటు చేయాలని సామాజిక ఉద్యమకారుడు కొమ్ము గణేష్ ప్రభుత్వాన్ని కోరారు,మరియు సంబంధిత అధికారులను మనవి చేస్తున్నాము..మార్కెట్ ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు కనీస మద్దతు ధర (ఎం.ఎస్.పి)లభించి, వారి కష్టానికి తగిన ఫలితం దక్కుతుంది..మరియు, మార్కెట్లో తగిన తూకం యంత్రాలు,గిడ్డంగి సౌకర్యాలు, తక్షణ చెల్లింపుల వంటి సౌకర్యాలను కూడా కల్పించాలని కోరుతున్నాము..ఈ విషయంపై జిల్లా కలెక్టర్ మరియు వ్యవసాయ శాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని రైతుల తరపున కోరారు,లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టే పరిస్థితి వస్తుందని సామాజిక ఉద్యమకారుడు కొమ్ము గణేష్ ప్రభుత్వాన్ని కోరారు.

# అభివృద్దే లక్షంగా ప్రజా పాలన ప్రణాళిక



**బెల్లంపల్లి మే 02 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగ శనివారం నియోజకవర్గ స్థాయి గ్రామసభ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమశీ సబ్ కలెక్టర్ అధ్యక్షత కన్నల గ్రామ చివారులోని ఆర్పీ గార్డెన్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమములో వివిధ శాఖల,గ్రామ పంచాయితీ,మండల స్తాయి అధికారులు హాజరై నియోజక వర్గ అబివృద్ధి వేదిక గూర్చి వివరించడం జరిగింది.ధీనిలో భాగముగా రాస్ట్రా ప్రభుత్వం అమలు చేసినటువంటి ఫ్లాగ్ షిప్ కార్యక్రమము,ఇందిరా మహిళా శక్తి, ఇందిరమ్మ ఇండ్లు,గృహ జ్యోతి,గ్యాస్ సబ్సిడీ,తెల్ల రేషన్ కార్డులు,సన్న బియ్యం పంపిణీ ఈ ప్రభుత్వ పతకాలు అర్హులైన ప్రజలందరికి అందే విధముగా తెలంగాణ రాస్ట్రా ప్రభుత్వం కృషి చేస్తుందని,గ్రామస్తాయి,మండల స్తాయి, ఇప్పుడు నియోజక వర్గ స్తాయిలో కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో సబ్ కలెక్టర్ మనోజ్ (ఐ.ఏ.ఎస్) కన్వీనర్ గా, మున్సిపల్ కమిషనర్ జె.సంపత్, తహాశీల్దార్ కృష్ణ అలాగే గ్రామ,మండల అధికారులు మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

అఖండ భూమి


ఆదివారం 03-05-2026

## వేసవిలో చేతులపై టాన్ పేరుకుండా.. రంగుని మెరుగుపరిచేందుకు ఈ సింపుల్ టిప్స్ ట్రై చేయండి..



వేసవిలో ముఖాన్ని జాగ్రత్తగా చూసుకోవడం ఎంత ముఖ్యమో, చేతులను జాగ్రత్తగా చూసుకోవడం కూడా అంతే ముఖ్యం. అటువంటి పరిస్థితిలో చేతులపై టాన్ ను తొలగించడానికి ఇంట్లో ఉన్న కొన్ని వస్తువులను ఉపయోగించవచ్చు. ఇది చేతుల రంగును పెంచడమే కాదు వాటికి సహజమైన మెరుపును కూడా ఇస్తుంది. కనుక ఇంట్లోనే ఏ వస్తువులతో టాన్ రిమూవల్ మాస్క్ తయారు చేసుకోవచ్చో ఈ రోజు తెలుసుకుందాం.. వేసవి కాలం చాలా సమస్యలను తెస్తుంది. ముఖ్యంగా చర్మ సంరక్షణ విషయానికి వస్తే తీవ్రమైన సూర్యకాంతి, వేడి గాలుల కారణంగా చర్మం టాన్ అవ్వడం సర్వసాధారణం. దీంతో ముఖ సంరక్షణపై ఎక్కువ శ్రద్ధ చూపించే మనం.. చేతుల విషయంలో కేరింగ్ ను విస్మరిస్తాము. అయితే చేతులకు కూడా జాగ్రత్త అవసరం. ప్రత్యక్షంగా సూర్య కిరణాలు తాకడం వలన చేతుల రంగును మారుస్తాయి. అవి పొడిగా, ముదురు రంగులో కనిపిస్తాయి. టానింగ్ తొలగించడానికి మార్కెట్లో అనేక ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. అయితే కొన్నిసార్లు అవి ఖరీదైనవి, కొన్నిసార్లు రసాయనాల కారణంగా ప్రజలు వాటిని ఉపయోగించడానికి ఇష్టపడరు. అటువంటి పరిస్థితిలో సురక్షితమైన, సులభమైన పరిష్కారం వంటింటి చిట్కాలు. ఇంట్లో దొరికే పదార్థాలతో తయారుచేసిన మాస్క్‌లు టానింగ్‌ను తగ్గించడమే కాదు చర్మానికి పోషణనిచ్చి, స్కిన్ కు సహజ మెరుపును తిరిగి ఇస్తాయి. కనుక వేసవిలో టానింగ్ వల్ల ప్రభావితమైన చేతుల రంగును మెరుగుపరచడంలో సహాయపడే కొన్ని సులభమైన, ప్రభావవంతమైన ఇంట్లో తయారుచేసే మాస్క్‌ల గురించి ఈ రోజు తెలుసుకుందాం.. శనగపిండి, పసుపు, పెరుగు మాస్క్ వేసవిలో చేతులపై వచ్చే టానింగ్‌ను తొలగించడానికి శనగపిండి మాస్క్ ఒక అద్భుతమైన నివారణ. దీని కోసం 2 చెంచాల శనగపిండి, 1 చిటికెడు పసుపు , 1 చెంచా పెరుగు కలిపి పేస్ట్ తయారు చేసుకోవాలి. దీని తర్వాత దానికి కొన్ని చుక్కల నిమ్మరసం కలపండి. ఈ మిశ్రమాన్ని చేతులకు రాసుకుని 20 నిమిషాల తర్వాత చేతులు కడుక్కోవాలి. ఈ మాస్క్ ట్యానింగ్‌ను తొలగించడమే కాదు చర్మాన్ని తేమగా కూడా ఉంచుతుంది.

## కంటి నిండా నిద్ర పట్టట్లేదా..? ఇలా ఎందుకు జరుగుతుందో తెలుసా..?



నిద్రలేమి సమస్య ఈ రోజుల్లో చాలా మందిని వేధిస్తోంది. సరిపడా నిద్ర లేకపోతే ఆరోగ్యంపై చాలా చెడు ప్రభావాలు పడతాయి. ఈ నిద్రలేమికి ప్రధాన కారణాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకుని, ఒకే సమయానికి లేవడం శరీరానికి చాలా మంచిది. కానీ ఈ సమయాలను తరచూ మార్చడం వల్ల శరీరం గందరగోళానికి గురై నిద్ర పట్టకపోవచ్చు. అందుకే ఒకే సమయానికి నిద్రపోవడం అలవాటు చేసుకోవాలి. చాలా మంది పడుకునే ముందు ఫోన్ ను ఎక్కువగా చూస్తుంటారు. ఇది మెదడును నిద్ర మోడ్ లోకి వెళ్లనివ్వదు. మొబైల్ స్క్రీన్ నుండి వచ్చే నీలి రంగు కాంతి నిద్రకు సహాయపడే హార్మోన్ల ఉత్పత్తిని తగ్గిస్తుంది. కాబట్టి పడుకునే ముందు కనీసం ఒక గంట పాటు మొబైల్ కు దూరంగా ఉండటం మంచిది. రాత్రిపూట కాఫీ, టీ వంటి కెఫిన్ ఉన్న డ్రింక్ లు తాగడం వల్ల నిద్రకు ఆటంకం కలుగుతుంది. కెఫిన్ మెదడును చురుకుగా ఉంచి నిద్రను దూరం చేస్తుంది. అందుకే సాయంత్రం తర్వాత ఈ డ్రింక్ లను తగ్గించుకోవడం మంచిది. రాత్రి సమయంలో ఎక్కువగా తింటే అజీర్తి సమస్యలు వస్తాయి. ఇది నిద్రకు భంగం కలిగిస్తుంది. నిద్రపోవడానికి కనీసం రెండు గంటల ముందు తేలికపాటి భోజనం చేయడం ఉత్తమం. రోజూ కొంత సమయం వ్యాయామానికి కేటాయించడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. వ్యాయామం ఒత్తిడిని తగ్గించి మంచి నిద్ర పట్టడానికి సహాయపడుతుంది. వాకింగ్, యోగా, స్విమ్మింగ్ వంటివి మనసుకు, శరీరానికి విశ్రాంతినిస్తాయి. పగటిపూట ఎక్కువ గంటలు నిద్రపోతే రాత్రిపూట నిద్ర పట్టదు. మధ్యాహ్నం కాసేపు విశ్రాంతి తీసుకోవాలనుకుంటే, 15 నుండి 20 నిమిషాలకు మించి నిద్రపోవద్దు. సాయంత్రం 3 గంటల తర్వాత పడుకోవడం మంచిది కాదు. ప్రస్తుత బిజీ లైఫ్‌లో పని ఒత్తిడి, వ్యక్తిగత ఒత్తిడి నిద్రను దెబ్బతీస్తున్నాయి. ఒత్తిడిని తగ్గించుకోవడానికి మెదడుకు విశ్రాంతినిచ్చే పనులు చేయాలి. ధ్యానం, యోగా, పాటలు వినడం, పుస్తకాలు చదవడం వంటివి మనసుకు ప్రశాంతతను ఇస్తాయి. నిద్రపోయే గది చాలా చల్లగా గానీ, చాలా వేడిగా గానీ ఉండకూడదు. గాలి బాగా వచ్చేలా చూసుకోవాలి. అలాగే పడుకునే మంచం కూడా సౌకర్యవంతంగా ఉండాలి. ఇవి నిద్రకు ఆటంకం లేకుండా చేస్తాయి. మద్యం సేవించడం, పొగ త్రాగడం, జంక్ ఫుడ్ తినడం వంటి అలవాట్లు నిద్రను దెబ్బతీస్తాయి. వీటిని తగ్గించి తాజా పండ్లు, కూరగాయలు, తేలికపాటి రాత్రి భోజనం వంటి ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పాటించడం వల్ల నిద్ర మెరుగుపడుతుంది. నిద్రలేమిని చిన్న సమస్యగా తీసిపారేయకూడదు. ఇది ఇతర ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు. ఈ చిన్న చిన్న కారణాలను గుర్తించి వాటిని సరిచేసుకుంటే మళ్లీ చక్కటి నిద్రను పొందవచ్చు.

## షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ నాయకులు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 02 (అఖండ భూమి న్యూస్):**కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రాయినిగారి శ్రీను  బిఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరటం శనివారం కాంగ్రెస్ పండుగ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన శ్రీను కి షబ్బీర్ అలీ  కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారితోపాటు భిక్నూర్ గ్రామానికి చెందిన విశ్వ బ్రాహ్మణ సంఘనికి చెందిన సుమారు 54 మంది షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు. ఈ కార్యక్రమంలో భిక్నూర్ సర్పంచ్ రేఖ సుదర్శన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, భికనూర్ మండల అధ్యక్షులు భీంరెడ్డి, గ్రామ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ గల్ రెడ్డి, లింబాద్రి, మద్దూరి రవి, విజయ్ గౌడ్, రాజబాబు గౌడ్, వెంకటేష్  నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.

## తెలంగాణలో మందు బాబులకు షాక్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 02 (అఖండ భూమి న్యూస్):** సాధారణ బ్రాండ్స్ ఫుల్ బాటిల్‌పై రూ.60.. ప్రీమియం బ్రాండ్ ఫుల్ బాటిల్‌పై రూ.100.. ఆ పై కేటగిరి బ్రాండ్ ఫుల్ బాటిల్‌పై రూ.120 ధర పెంచే యోచన ఈ నెలలోనే లిక్కర్ ధరలు పెంచే అవకాశం ప్రతి నెల రూ.250 కోట్ల అదనపు ఆదాయం వచ్చేలా ధరలు పెంచేందుకు సిద్ధమైన ప్రభుత్వం

## శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర ప్రమాదం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 02 (అఖండ భూమి న్యూస్):** శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్డులో 16వ ఎగ్జిట్ సమీపంలో ఆగి ఉన్న లారీని వెనుక నుంచి అతివేగంగా వచ్చిన కారు ఢీకొనడంతో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. కారులో ఉన్న ఆరుగురు---ఇద్దరు చిన్నారులతో సహా---ఘటనా స్థలంలోనే మృతి చెందారు. మృతులు సిరిసిల్లకు చెందిన బీఆర్ఎస్ నేత బొల్లి రాంమోహన్ సోదరుడు బొల్లి రాజు కుటుంబ సభ్యులుగా పోలీసులు గుర్తించారు. ఘటనపై కేటీఆర్ ఫోన్ ద్వారా బొల్లి రాంమోహన్‌ను పరామర్శించారు.

## కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి ఉత్తమ వ్యాయమాల గురించి మీకు తెలుసా..?



వేయించిన ఆహారాలు, ఒత్తిడి క్రమంగా కాలేయాన్ని బలహీనపరుస్తాయని చెబుతున్నారు నిపుణులు. మందుల సహాయం తీసుకునే ముందు కాలేయాన్ని లోపలి నుండి బలోపేతం చేసే కొన్ని వ్యాయామాల గురించి తెలుసుకుందాం. మీ కాలేయం సంవత్సరాల తరబడి ఫిట్‌గా, చురుగ్గా ఉండాలని మీరు కోరుకుంటే, ఉత్తమ.. శరీరంలోని ప్రతి భాగం చాలా ముఖ్యమైనది. కానీ ఈ యంత్రం ఇంజిన్ బలహీనంగా మారితే ఏం జరుగుతుంది? మన శరీరంలో కాలేయం ఎంతో ముఖ్యమైది. ఇది శరీరంలోని అతి ముఖ్యమైన, కష్టపడి పనిచేసే అవయవాలలో ఒకటి. కాలేయం ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడటమే కాకుండా శరీరం నుండి విషపూరిత అంశాలను తొలగించడానికి కూడా పనిచేస్తుంది.

**కపాలభాతి ప్రాణాయామం**

ఇది కాలేయానికి అత్యంత ప్రభావవంతమైన యోగా ఆసనం అని భావిస్తారు. ఈ ప్రాణాయామంలో వేగంగా గాలి వదులుతూ కడుపు లోపలికి, బయటకు కదిలిస్తూ ఉంటుంది. ఇది కాలేయాన్ని శుభ్రపరుస్తుంది. కొవ్వు పేరుకుపోకుండా నిరోధిస్తుంది. రోజూ 5-10 నిమిషాలు కపలాభతి చేయడం వల్ల కాలేయ పనితీరు మెరుగుపడుతుంది. కపలాభతి అనేది ఒక శక్తివంతమైన ప్రాణాయామం, దీనిలో శ్వాసను వదులుతున్నప్పుడు ఉదర కండరాలు వేగంగా సంకోచిస్తూ సడలిస్తుంటాయి. ఇది కేవలం శ్వాస ప్రక్రియ మాత్రమే కాదు, ఒక రకమైన డీటాక్స్ కూడా.

**కాలేయానికి ఎలా ఉపయోగపడుతుంది?**

కొవ్వు పేరుకుపోకుండా నిరోధిస్తుంది: కపలాభతి కడుపులోని అంతర్గత అవయవాలను సక్రియం చేస్తుంది. ఇది కాలేయంపై పేరుకుపోయిన కొవ్వును తగ్గిస్తుంది. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది: ఈ ప్రాణాయామం కాలేయం వైపు రక్త ప్రవాహాన్ని పెంచుతుంది. కణాలు ఎక్కువ ఆక్సిజన్‌ను అందించడానికి, మెరుగ్గా పనిచేయడానికి వీలు కల్పిస్తుంది. డీటాక్స్‌లో సహాయపడుతుంది: కపలాభతి శరీరం నుండి విషపూరిత అంశాలను తొలగిస్తుంది. కాలేయం పనిని సులభతరం చేస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది: మానసిక ఒత్తిడి కాలేయ ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. కపలాభతి మనస్సును ప్రశాంతపరుస్తుంది. మరియు హార్మోన్లను సమతుల్యంగా ఉంచుతుంది. మీ కాలేయం ఆరోగ్యంగా ఉండాలని, జీవితాంతం వ్యాధులకు దూరంగా ఉండాలని మీరు కోరుకుంటే, ప్రతి ఉదయం కేవలం 10 నిమిషాలు కపలాభతి ప్రాణాయామం చేయడం అలవాటు చేసుకోండి. యోగ ఒక బహమతి లాంటిది. ఇది ఎటువంటి ఖర్చు లేకుండా మిమ్మల్ని అంతర్గతంగా ఆరోగ్యంగా చేస్తుంది.


## రాత్రి పూట వెల్లుల్లి తింటే ఆరోగ్యానికి ఎన్ని లాభాలో తెలుసా..?



వెల్లుల్లి ఒక అద్భుతమైన ఔషధ గుణాలు కలిగిన పదార్థం. రాత్రి పడుకునే ముందు పచ్చి వెల్లుల్లిని తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఇది ఒత్తిడిని తగ్గించడంతో పాటు నిద్రను మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యం, షుగర్, కొలెస్ట్రాల్, బరువు నియంత్రణలోనూ సహాయపడుతుంది. వెల్లుల్లిని రాత్రి పడుకునే ముందు తింటే మన శరీరానికి ఎన్నో లాభాలు కలుగుతాయి. వెల్లుల్లిలో ఉండే సహజ గుణాలు శరీరాన్ని శుభ్రం చేసి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. పచ్చి వెల్లుల్లి మన శరీరాన్ని, మనసును రిలాక్స్ చేస్తుంది. ఒత్తిడిని తగ్గించి నిద్ర సమస్యలను దూరం చేస్తుంది. మెదడు నాడీ వ్యవస్థపై మంచి ప్రభావం చూపి గాఢమైన నిద్ర పట్టేలా చేస్తుంది. నిద్రలేమితో బాధపడే వారికి ఇది చాలా ఉపయోగపడుతుంది. వెల్లుల్లి శరీరంలోని గ్లూకోజ్ స్థాయిలను బ్యాలెన్స్ చేస్తుంది. ఇన్సులిన్ పనితీరును మెరుగుపరుస్తుంది. షుగర్ ఉన్నవారికి ఇది సహజ ఔషధంలా పని చేస్తుంది. రోజూ తగిన మోతాదులో తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. పచ్చి వెల్లుల్లి తినడం వల్ల అధిక కొలెస్ట్రాల్ సమస్య తగ్గుతుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి శరీరానికి అవసరమైన మంచి కొలెస్ట్రాల్ ను పెంచుతుంది. దీనివల్ల గుండె జబ్బుల నుంచి రక్షణ లభిస్తుంది. వెల్లుల్లిలో యాంటీబాక్టీరియల్, యాంటీవైరల్, యాంటీఫంగల్ గుణాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని రోగాల నుంచి కాపాడతాయి. తరచుగా జలుబు, దగ్గు, జ్వరం వచ్చే వారికి ఇది ఒక రక్షణ కవచంలా పని చేస్తుంది. పచ్చి వెల్లుల్లి శరీరంలోని కొవ్వును వేగంగా కరిగించడానికి సహాయపడుతుంది. ఇది మెటబాలిజంను పెంచి బరువు తగ్గాలనుకునే వారికి ఉపయోగపడుతుంది. ఆకలిని నియంత్రించడం వల్ల ఎక్కువగా తినే అలవాటు తగ్గుతుంది. ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు ఒకటి లేదా రెండు వెల్లుల్లి రెబ్బలు తినడం వల్ల మన ఆరోగ్యానికి ఎన్నో లాభాలు కలుగుతాయి. ఇది పూర్తిగా సహజమైన పద్ధతి. అయితే ఏవైనా అనూహ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే నిపుణుల సలహా తీసుకోవాలి.

## జామకాయ అనుకునేరు.. కానేకాదు! ఇదోక ప్రకృతి వరం.. క్యాన్సర్, ఊబకాయంకి దివ్యౌషధం..





ఆరోగ్యానికి మేలు చేసే కూరగాయలలో చయోటే అదేనండీ సీమ వంకాయ ఒకటి. దీనిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. బాటిల్ గోర్డ్ లేదా సోరకాయ జాతికి చెందిన ఈ కూరగాయ.. పోషకాలకు మూలం. ఇది ఊబకాయం, ప్రాణాంతక క్యాన్సర్‌లను నివారించడంలో బలేగా సహాయపడుతుంది.. ప్రతిరోజూ మనం వంట కోసం వివిధ రకాల కూరగాయలను ఉపయోగిస్తుంటాం.. అవి నాలుకకు రుచికరంగా ఉండటమే కాకుండా, ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుంటాయి. అలాంటి కూరగాయలలో చయోటే అదేనండీ సీమ వంకాయ ఒకటి. దీనిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. బాటిల్ గోర్డ్ లేదా సోరకాయ జాతికి చెందిన ఈ కూరగాయ.. పోషకాలకు మూలం. ఇది ఊబకాయం, ప్రాణాంతక క్యాన్సర్‌లను నివారించడంలో బలేగా సహాయపడుతుంది. మరి వీటిని తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం..

**గుండె ఆరోగ్యానికి సప్లిమెంట్**

సీమ వంకాయలలో ఫైటోకెమికల్స్ అధికంగా ఉంటాయి. ఇవి రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడంలో, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. అలాగే ఇందులో ఉండే మైరిసెటిన్ కొలెస్ట్రాల్, వాపు, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది.

**చర్మ క్యాన్సర్ నివారణకు దివ్యౌషధం**

సీమ వంకాయ లోప, బయటి తొక్కలో క్యాన్సర్‌ను నివారించగల యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది చర్మ క్యాన్సర్‌ను నివారించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది.

**హిందీ సప్లిమెంటరీ పరీక్షకు ఒకేఒక్కడు.. ఇన్విజిలేటర్లేమో ముగ్గురు!**


శరీరంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం

శరీరంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి సీమ వంకాయ ఒక గొప్ప ఆహారం. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది టైప్ 2 డయాబెటిస్ రోగులు తినడానికి ఉత్తమమైన కూడా.

**లివర్ ఆరోగ్యాన్ని కాపాడుతుంది**

సీమ వంకాయకు కాలేయంలో అనవసరమైన కొవ్వు పేరుకుపోకుండా నిరోధించే సామర్థ్యం ఉంది. గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఇది మంచి ఆహారం. ఎందుకంటే దీనిలోని %దీ%9 ప్రోటీన్ పిండం అభివృద్ధికి, ముఖ్యంగా మెదడు, వెన్నుపాము అభివృద్ధికి సహాయపడుతుంది. ఇది అకాల జనన అవకాశాలను తగ్గిస్తుంది. అధ్యయనాల ప్రకారం సీమ వంకాయలో లుకేమియా, గర్భాశయ క్యాన్సర్ వంటి కొన్ని క్యాన్సర్ కణాల పెరుగుదలను నెమ్మదింపజేసే ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. వంకాయలోని యాంటీఆక్సిడెంట్లు మరియు పోషకాలు కణాల నష్టాన్ని నివారించడంలో సహాయపడతాయి. ఇది శరీరం యొక్క వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తుందని అనేక అధ్యయనాలు చూపించాయి. అలాగే, ఈ వంకాయ వాపుకు దివ్యౌషధం. విటమిన్ సి సమృద్ధిగా ఉండే ఈ కూరగాయ వర్షాకాలం, శీతాకాలంలో సాధారణంగా కనిపించే వివిధ బాక్టీరియల్, వైరల్ ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి భలేగా సహాయపడుతుంది.

## ఇలాంటి గుణాలున్నావారు నిత్య అసంతృప్తి వాదులు.. వీరు సుఖంగా ఉండరు.. ఎదుటివారు ఉంటే ఓర్వలేరు..



మహాభారతంలోని ముఖ్యమైన పాత్రలలో ఒకరు విదురుడు. అంబిక దాసికి, వ్యాసుడికి జన్మించినవాడు విదురుడు. అతని తెలివితేటల కారణంగా ప్రజలు ఇప్పటికీ విదురుడిని గుర్తుంచుకుంటారు. విదురుడు తన జ్ఞానం, అనుభవం ద్వారా ధృతరాష్ట్రునికి చెప్పిన నీతులను విదుర నీతిగా ప్రసిద్ధిగంచాయి. వీటిని పాటించడం వల్ల జీవితం అత్యున్నత స్థాయిలో ఉంటుందని పండితులు చెబుతారు. అదే విధంగా మనిషి జీవితంలో ముందుకు సాగాలంటే సరైన మార్గదర్శకత్వం అవసరం.. అని విదుర్ నీతిలో అనేక విషయాలు చెప్పబడ్డాయి. మనిషి జీవితంలో ముందుకు సాగాలంటే ప్రతికూల ఆలోచనలు వదిలి సానుకూల ఆలోచనలు చేయాలి. మంది గొప్ప వ్యక్తుల జీవితాలు, ఆలోచనల నుంచి ప్రేరణ పొందవచ్చు. అలాంటి ఆలోచనలు జీవితంలో ముందుకు సాగడానికి ప్రతి ఒక్కరికీ సహాయపడతాయి. మహాభారతంలోని ముఖ్యమైన పాత్రలలో మహాత్మా విదురుడు ఒకరు. అతని తెలివితేటలు, జ్ఞానం, కృష్ణ భక్తీ వలన విదురుడిని నేటికీప్రజలు గుర్తుంచుకుంటారు. మహాత్మా విదురుడు చెప్పిన విధానాలను విదుర నీతి అంటారు. మహాత్మా విదురుడు ఎప్పుడూ అసంతృప్తిగా ఉండే వ్యక్తుల గురించి తన నీతి శాస్త్రంలో చెప్పాడు. వీరు ఎప్పుడు సంతోషంగా ఉండరు.. దుఃఖ పడుతూనే జీవితాన్ని గడిపెస్తారని అన్నారు. అసూయ విదుర నీతి ప్రకారం ఇతరుల పురోగతిని చూసి అసూయపడే వ్యక్తి తన జీవితంలో ఎప్పుడూ విచారంగా ఉంటాడు. ఈ రకమైన గుణం అంటే అసూయ గుణం వ్యక్తులకు ఆత్మవిశ్వాసం తక్కువగా ఉంటుంది. అసూయతో జీవించే వ్యక్తి అవతలి వ్యక్తిలో ప్రతికూలత ఆలోచనలను కూడా పెంచుతాడు. ద్వేషించే గుణం ద్వేషం లేదా అసహ్యం అనేది మిమ్మల్ని లోపలి నుంచి దహించి వేసే భావన . ఇతరుల పట్ల అకారణ ద్వేషం ఉన్న వ్యక్తి చివరికి ప్రతికూలత ను ఒంటరితనాన్ని ఎంచుకుంటాడు. అది తప్ప వీరికి మరేమీ మిగలదు. ఇతరులను ద్వేషించే వ్యక్తి తన దగ్గరి బంధువుల నుంచి కూడా దూరం అవుతాడు.

**గబ్బిలాల నుంచి వీటిని నేర్చుకుంటే.. జీవితంలో ఎప్పటికీ బాధపడరు.**

అసంతృప్తి జీవితంలో సంతోషంగా ఉండాలంటే ఉన్నదానితో సంతృప్తి చెందాలి. విదుర నీతి ప్రకారం తనకి ఉన్న దానితో సంతృప్తి చెందని వ్యక్తి ఎల్లప్పుడూ అసంతృప్తిగా ఉంటాడు. అలాంటి వారికి ఆనంద సాధనాలు ఉన్నప్పటికీ వారు ఎప్పుడూ సంతోషంగా ఉండరు.

**కోపం- అనుమానం**

కోపంగా ఉన్న వ్యక్తి జీవితంలో ఎప్పుడూ దుఃఖం ఉంటుందని మహాత్మా విదురుడు అన్నాడు. అధికంగా కోపం తెచ్చుకునే వ్యక్తి జీవితంలో సంబంధాలపై ప్రభావం చూపిస్తుంది. సంబంధాలను కూడా పాడు చేస్తుంది. ఇంకా విదుర నీతిలో ప్రతి చిన్న విషయాన్ని అనుమానించి, తన జీవితాన్ని నిత్యం సందేహంతో గడిపే వ్యక్తి జీవితం దుఃఖించదాంతోనే గడిచిపోతుందని చెప్పాడు. ఇతరులపై ఆధారపడి ఉండటం కష్టపడి పనిచేయడం ద్వారానే విజయం లభిస్తుంది. కష్టపడి పనిచేయడం మానేసి ఇతరులపై ఆధారపడే వ్యక్తికి సమాజంలో తగినంత గౌరవం లభించదు. అలాంటి వ్యక్తి ఎల్లప్పుడూ సంతోషంగా ఉండదు.

# లెనిన్ మూవీ పై నాగార్జున ఫస్ట్ రివ్యూ.. అఖిల్ ఖాతాలో హిట్ ఖాయమేనా..!



అక్కినేని మూడో తరం రెండో నట వారసుడు అక్కినేని అఖిల్.. ప్రస్తుతం 'లెనిన్' మూవీ చేస్తున్నారు. ఇప్పటి వరకు చాక్ లెట్ బాయ్ లుక్ లో కనిపించిన అఖిల్..ఈ సినిమాలో పూర్తి మాస్ పాత్రలో సరికొత్తగా కనిపించబోతున్నారు. తాజాగా ఈ సినిమా షూటింగ్ పూర్తైయింది. ఇక ఈ సినిమా ఫస్ట్ రివ్యూ బాగుందని అఖిల్ నాన్న నాగార్జున ఎక్స్ వేదికగా పంచుకున్నారు. లెనిన్ మూవీ పై నాగార్జున ఫస్ట్ రివ్యూ.. అఖిల్ ఖాతాలో హిట్ ఖాయమేనా..! అక్కినేని అఖిల్ కెరీర్ ఒక అడుగు ముందుకు.. ఆరడుగులు వెనక్కి అన్నట్టుగా తయారైంది. కెరీర్ స్టార్ట్ చేసి దాదాపు దశాబ్దం దాటుతున్నా.. సరైన సక్సస్ లేదు. ఇక అఖిల్ గత చిత్రం 'ఏజెంట్' సినిమా అందరి అంచనాలను తలకిందలు చేస్తూ డిజాస్టర్ గా నిలిచింది. ఈ సినిమాలో మమ్ముట్టి నటించినా ప్రేక్షకులు ఈ సినిమాను పట్టించుకోలేదు. ఈ సినిమా తర్వాత దాదాపు రెండేళ్ల లాంగ్ గ్యాప్ తర్వాత మురళీ కృష్ణ అబ్బూరి దర్శకత్వంలో 'లెనిన్' సినిమా చేస్తున్నారు. పేరుతో ఇదేదే కమ్యూనిస్ట్ చిత్రం అనుకున్నారు. కానీ హీరో బొట్టుతో కనిపించడంతో ఈ సినిమా గ్రామీణ నేపథ్యంలో సరికొత్త కథాంశంతో ఈ సినిమా తెరకెక్కిస్తున్నట్టు తెలుస్తుంది. 'లెనిన్' సినిమాలో అఖిల్ లుక్ చూస్తే.. నాగార్జున ఓల్డ్ మూవీ 'ప్రెసిడెంట్ గారి పెళ్లాం' సినిమాలోని గెటప్ గుర్తుకు తెస్తుంది.ఈ సినిమాతో అఖిల్ సాలిడ్ కమ్ బ్యాక్ ఇవ్వడం పక్కా అని అక్కినేని అభిమానులు చెబుతున్నారు. ఈ సినిమాపై నాగార్జున రివ్యూ ఇచ్చారు. ఈ సినిమా ఫస్ట్ కట్ చూసాను. మూవీ అదిరిపోయిందని చెప్పారు. దీంతో అక్కినేని అభిమానులు సంబరాలు చేసుకుంటారు. ఇక అక్కినేని అఖిల్ మ్యారేజ్ తర్వాత చేస్తోన్న ఫస్ట్ మూవీ కావడం గమనార్హం. పెళ్లి తర్వాత అక్కినేని హీరో తలరాత మారడం ఖాయం అని చెబుతున్నారు.స్టార్ హీరో మెటీరియల్ ఉన్నా.. ఎందుకో సరైన స్టోరీలు పడటం లేదు. ఒక వేళ పడితే.. అఖిల్ రేంజ్ ఏంటో తెలుస్తుందని అక్కినేని ఫ్యాన్స్ చెబుతున్నారు. ఈ సినిమ్మ అన్నపూర్ణ స్టూడియో, సితార ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో అఖిల్ సరసన భాగ్యశ్రీ బోర్సే నటిస్తోంది. ఈ సినిమాను జూన్ 26న విడుదల చేస్తున్నట్టు బిగ్ అప్ డేట్ ఇచ్చారు. మరి నాగ్ చెప్పినట్టుగానే 'లెనిన్' సినిమాతో అఖిల్ పవర్ ఫుల్ కమ్ బ్యాక్ ఇస్తాడా అనేది చూడాలి. స్థానికం నుంచి అంతర్జాతీయం వరకు.. క్రీడలు, వినోదం, రాజకీయాలు, విద్య, ఉద్యోగాలు, హెల్త్, లైఫ్‌స్టైల్ .. ఇలా అన్నిరకాల వార్తలను తెలుగులో పొందడం కోసం ఇప్పుడే ఎవ తెలుగు న్యూస్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోండి.

# 'కర' మూవీ రివ్యూ.. ధనుశ్ మూవీ ఎలా ఉందంటే..!




ధనుశ్ కు తమిళంలో పాటు తెలుగులో మంచి మార్కెట్ ఉంది. గతంలో ఈయన నటించిన పలు చిత్రాలు తమిళంలో కంటే తెలుగులోనే మంచి వసూళ్లను సాధించిన సందర్భాలున్నాయి. ఈ నేపథ్యంలో ఈయన హీరోగా నటించిన 'కర' చిత్రం తెలుగులో విడుదలైంది. మరి ఈ సినిమాతో ధనుశ్ మరో సక్సెస్ ను తన ఖాతాలో వేసుకున్నాడా లేదా మన మూవీ రివ్యూలో చూద్దాం.

తిరుమలలో కావ్య రెడ్డితో ఘనంగా జరిగిన బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పెళ్లి 'కర' మూవీ రివ్యూ.. ధనుశ్ మూవీ ఎలా ఉందంటే..! ధనుష్, మమితా బైజు జంటగా కుష్మిత గణేష్ సమర్పణలో డా. ఐషరి కె. గణేష్ భారీ ఎత్తున నిర్మించిన చిత్రం 'కర'. విఘ్నేశ్ రాజా డైరెక్ట్ చేశారు. తమిళంతో పాటు తెలుగులో ఈ సినిమా విడుదలైంది. తెలుగులో ఈ చిత్రాన్ని విఘ్నేశ్వర ఎంటర్టైన్మెంట్స్, ఆర్ స్టార్ లాజిస్టిక్స్ విడుదల చేశారు. ఈ రోజు విడుదలైన ఈ సినిమా ప్రేక్షకులను ఎంగేజ్ చేసిందా లేదా మన మూవీ రివ్యూలో చూద్దాం.

**కథ విషయానికొస్తే..**

కర అలియాస్ కరస్వామి (ధనుశ్) ఓ దొంగ. ఓ సారి తన స్నేహితుడితో కలిసి దొంగతనం చేస్తూ గ్రామ ప్రజలకు దొరికిపోతాడు. ఆ తర్వాత అతన్ని పోలీసులకు అప్పగిస్తారు. ఆ తర్వాత ఈ కేస్ ఇన్వెస్టిగేషన్ కోసం డీఎస్పీ భరతన్ (సూరజ్ వెంజరమూడు) రంగంలోకి దిగుతాడు. ఇక కర పోలీస్ స్టేషన్ లో డీఎస్పీని కొట్టి పారిపోతాడు. ఆ తర్వాత ఓ హోటల్ లో తన భార్య (మమితా బైజు)తో కలిసి పనిచేస్తుంటాడు. ఆ తర్వాత సొంతంగా ఓ హోటల్ పెట్టుకుందామని బ్యాంక్ వాళ్ల దగ్గరకి వెళతారు. ఏదైనా విలువైన వస్తువు తాకట్టు పెడితేనే లోన్ ఇస్తానంటారు. ఈ క్రమంలో తన ఊర్లో ఉన్న పొలం కాగితాలు పెట్టి బ్యాంక్ లోన్ తీసుకుందామనుకుంటాడు. ఆ తర్వాత ఊరికి వెళ్లిన తర్వాత తన నాన్న కందసామి (కే.యస్.రవికుమార్) ట్రాక్టర్ కొనడం కోసం బ్యాంక్ లోన్ తీసుకుంటాడు. అందుకు తన పొలం కాగితాలు బ్యాంకుకు తనఖా పెడతాడు. అంతేకాదు ఊర్లో వాళ్లందరు కూడా కందసామి మాటతో బ్యాంకు దగ్గర లోన్ కోసం పొలం కాగితాలు పెట్టి అప్పు తీసుకుంటారు. ఇక వరుసగా కరువు కాటాకాలతో ఊరి ప్రజలు బ్యాంక్ లోన్ కట్టలేకపోతారు. దీంతో బ్యాంక్ వాళ్లు ఊరి వాళ్లకు సంబంధించిన పొలాలను జప్తు చేయడానికి వస్తారు. ఈ క్రమంలో కర వాళ్ల నాన్న కందసామి చనిపోతాడు. తండ్రి శవాన్ని ఊర్లో ఉన్న పొలంలో పాతి పెట్టకుండా బ్యాంకు వాళ్లు అడ్డుకుంటారు. ఈ క్రమంలో కర ఏం చేశాడు. దొంగతనాలు చేసుకుంటూ బతికే కర తన తండ్రి అప్పు తీర్చడం కోసం మళ్లీ దొంగగా మారాడా..? ఈ క్రమంలో అతన్ని పట్టుకోవడానికి డీఎస్పీ ఎలాంటి ప్రయత్నాలు చేశాడు. చివరకు తన తండ్రిని పొలంలో అంతిమ సంస్కారాలు చేశాడా..ఈ క్రమంలో ఏం జరిగిందనేదే ఈ సినిమా స్టోరీ.మరోవైపు బ్యాంకింగ్ మోసాలతో రైతులు ఎలా మోసపోతున్నారు. చివరకు ఏం జరిగిందనేదే 'కర' మూవీ స్టోరీ.

**కథనం, టెక్నికల్ విషయానికొస్తే..**

దర్శకుడు విఘ్నేష్ రాజా ఈ సినిమాను 1990 తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్ సరిహద్దుల్లోని తిరువెంబుర్ గ్రామ నేపథ్యంలో తెరకెక్కించాడు. మొత్తంగా ఈ సినిమాలో జెంటిల్మెన్, సర్కారు వారి పాట, కిక్ సినిమాల తాలుకు ఛాయలు కనిపిస్తాయి. ముఖ్యంగా బ్యాంక్ వాళ్లు రైతులను అర చేతిలో వైకుంఠం చూపించి మాయ మాటలు చెప్పి ఎలా లోన్ అంటగడుతున్నారనే విషయాన్ని చూపెట్టారు. చాలా మంది రైతులు అవసరం లేకపోయిన చాలా మంది బ్యాంక్ లోన్ తీసుకొని అవి తీర్చలేక ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలున్నాయి. ఈ క్రమంలో అప్పు తీర్చలేని వాళ్ల పొలాలను బ్యాంకు వాళ్లు జప్తు చేయడం అనే కాన్సెప్ట్ బాగానే ఉంది. కొన్ని సీన్స్ లో దర్శకుడు కన్నీళ్లు పెట్టించాడు. ముఖ్యంగా గ్రామీణ నేపథ్యంలో హీరో ఉండే ఇళ్లు, అక్కడ పొలాలు, రైతుల అలవాట్లను చాలా చక్కగా తెరపై ప్రెజెంట్ చేశాడు. ముఖ్యంగా హీరో తండ్రి చనిపోవడం.. వాళ్ల పొలంలో పాతిపెట్టకుండా బ్యాంక్ వాళ్లు అడ్డుకోవడం .. ఈక్రమంలో దొంగ అయిన హీరో బ్యాంక్ లకు కన్నాలు వేయడం.. ఈ క్రమంలో బ్యాంక్ మేనేజర్ .. కరనే దొంగతనం చేశాడని తెలుసుకొని తాను చెప్పినట్టు దొంగతనాలు చేయమని చెప్పడం .. అందుకు కర ససేమిరా అనడం. మరోవైపు బ్యాంక్ దొంగతనాలు చేస్తోన్న కరను పట్టుకోవడానికి డీఎస్పీ ప్రయత్నం చేయడం వరకు అంతా బాగానే ఉంది. 1990 ఇప్పట్లా అంతగా సీసీ కెమెరాలు లేవు. ఈ సందర్భంగా హీరో బ్యాంక్ దొంగతనాలు ఎలా చేసాడనే ఎపిసోడ్స్ మాస్ ఆడియన్స్ ను ఎంగేజ్ చేసేలా తెరపై ప్రెజెంట్ చేశాడు. హీరో ఎందుకు దొంగతనాలు చేయాల్సి వచ్చిందనే అంశాన్ని కన్విన్సింగ్ చెప్పడంలో సక్సెస్ అయ్యాడు. ప్రేక్షకులను కనెక్ట్ అయ్యేలా చేయడంలో సక్సెస్ అయ్యాడు. తన తండ్రి పొలాన్నే కాదు. గ్రామంలో ఉన్న రైతులందరి పొలాలను విడిపించడానికి బ్యాంక్ లను దోపిడి చేసి చివరకు బ్యాంక్ లోన్ హీరో తీర్చడం అనేవి సినిమాటిక్ గా ఓకే అనిపించినా.. లాజిక్ కు అందవు. సర్కారు వారి పాట సినిమాలో బ్యాంకింగ్ మోసాలను మంచిగా చూపెట్టడంలో దర్శకుడు సక్సెస్ అయ్యారు. ఓ రకంగా ఈ సినిమా చూస్తే బ్యాంక్ వాళ్లపై కసి పెరిగేలా చేయడంలో సక్సెస్ అయ్యాడు. ఈ బ్యాంకింగ్ అంశాలు.. కామన్ ఆడియన్స్ కనెక్ట్ అయ్యేలా చేయడంలో దర్శకుడు సక్సెస్ అయ్యాడు. ఫస్ట్ హాఫ్ స్పీడ్ గా సాగిన సినిమా ఇంటర్వెల్ తర్వాత కాస్త స్లో అనిపిస్తుంది. క్లైమాక్స్ అనుకున్నట్టే ప్రేక్షకులకు కనెక్ట్ అవుతుంది. దర్శకుడు 1990ల నాటి గ్రామీణ వాతావరణం, దూరదర్శన్ లో వచ్చే న్యూస్ వంటివి చూపించి ఆ తరం ప్రేక్షకులను కనెక్ట్ చేయడంలో సక్సెస్ అయ్యాడు. సినిమాటోగ్రఫీ బాగుంది. సెకండాఫ్ ఇంకాస్త ట్రిమ్ చేసుంటే ఫలితం ఇంకాస్త మెరుగ్గా ఉండేది. నిర్మాణ విలువులు బాగున్నాయి.

**నటీనటుల విషయానికొస్తే..**

ధనుశ్ ఎంత గొప్ప నటుడుతో కొత్తగా చెప్పాల్సిన పనిలేదు. ఈ సినిమాలో తన పాత్రలో నటించడం అనే కంటే ఈ పాత్రలో పరకాయ ప్రవేశం చేశాడు.మరోసారి నేషనల్ అవార్డు వచ్చినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. ప్రేమలు సినిమాలో హీరోయిన్ గా నటించిన మమితా బైజు తన నాచురల్ గా నటించింది. హీరో తండ్రి పాత్రలో నటించిన కే.యస్. రవికుమార్ ఓ పేదరైతు పాత్రలో ఒదిగిపోయాడు. రైతు పాత్రలో నాచురల్ గా నటించాడు. కన్నింగ్ బ్యాంక్ మేనేజర్ పాత్రలో జయరామ్ తన పాత్రలో ఒదిగిపోయాడు. ఒక డీఎస్పీ పాత్రలో నటించిన సూరజ్ వెంజరమూడు కూడా తన పాత్రలో జీవించాడు. ఓ క్రిమినల్ ను పట్టుకోవాలనే కసి అతనిలో కనిపించింది. ఇక హీరో మేనమామ పాత్రలో నటించిన కరుణాస్ కూడా ఆ పాత్రలో జీవించాడు.మిగిలిన పాత్రల్లో నటించిన నటీనటులు అందరు మెప్పించారు.

**పంచ్ లైన్.. 'కర'.. ఆలోచింప చేసే సామాన్య రైతు కన్నీట గాథ**

**రేటింగ్: 3/5**

# యశ్ అభిమానులకు మరోసారి నిరాశా.. 'టాక్సిక్' మళ్లీ వాయిదా



రాకింగ్ స్టార్ యశ్ హీరోగా గీతూ మోహన్ దాస్ డైరెక్షన్ లో తెరకెక్కిన చిత్రం 'టాక్సిక్'. ఈ సినిమాను కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ భారీ ఎత్తున తెరకెక్కించారు. ఇప్పటికే రెండు సార్లు పోస్ట్ పోన్ అయిన ఈ సినిమా మరోసారి పోస్ట్ పోన్ చేస్తున్నట్టు ప్రకటించారు. రాకింగ్ స్టార్ యశ్ ప్రెస్టీజియస్ పాన్ ఇండియా చిత్రం 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్'. కేజీఎఫ్ 2 తర్వాత విడుదల కాబోతున్న ఈ సినిమాపై భారీ అంచనాలే ఉన్నాయి. అయితే ఈ సినిమా ముందుగా మార్చి 19న రిలీజ్ చేస్తున్నట్టు ప్రకటించారు. అయితే ఈ సినిమాను వైడ్ రేంజ్ లో రిలీజ్ చేస్తున్నా ముందుగా ఈ సినిమాను జూన్ 4న విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. తాజాగా ఈ సినిమా మరోసారి పోస్ట్ పోన్ చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ సినిమా వరల్డ్ వైడ్ గా భారీ ఎత్తున రిలీజ్ చేయబోతున్నారు. అంతేకాదు ప్రపంచ భాషల్లో విడుదల చేయాలనే ప్లాన్ లో భాగంగా ఈ సినిమాను మరోసారి పోస్ట్ పోన్ చేస్తున్నట్టు ప్రకటించారు. ఇక ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున రిలీజ్ చేస్తున్నారు. ఈ సినిమాకు యశ్ మరో నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మరోవైపు ఈ సినిమా పోస్ట్ పోన్ వెనక పెద్ద రీజనే ఉంది. ఈ సినిమా నిర్మించిన కేవీఎన్ ప్రొడక్షన్ హౌస్ వాళ్లే 'జన నాయగన్' సినిమాను నిర్మించారు. ఆ సినిమా సంక్రాంతి కానుకగా విడుదల కావాల్సింది. కానీ సెన్సార్ ఇష్యూస్ కారణంగా ఈ సినిమా విడుదల కాలేదు. ఇక నిర్మాత వెంకట నారాయణ ఇన్వెస్ట్ చేసిన చాలా డబ్బులు ఈ సినిమాలో ఇరుక్కుపోయాయి. ఇక తమిళనాడు ఎన్నికలు పూర్తి కావడంతో ఈ సినిమా విడుదలకు అడ్డంకులు తొలిగే అవకాశాలున్నాయి. 'జననాయగన్' రిలీజైన తర్వాత కానీ 'టాక్సిక్' సినిమాను మంచి డేట్ చేసుకొని విడుదల చేయాలనే ప్లాన్ లో ఉన్నారు. అందుకే జూన్ 4న 'జన నాయగన్' సినిమాను విడుదల చేయాలనే ప్లాన్ లో భాగంగా యశ్ 'టాక్సిక్' సినిమాకు పోస్ట్ పోన్ చేశారు. ఇప్పటికే 'జన నాయగన్' పోస్ట్ పోన్ తో కేవీఎన్ ప్రొడక్షన్ కు కోలుకోలేని దెబ్బ తగిలిందనే చెప్పాలి. ఈ సినిమా ఫైనాన్షియల్ క్రైసెస్ నుంచి బయటపడ్డాకా ఈ మూవీని రిలీజ్ చేయాలనే ప్లాన్ లో ఉన్నారు మేకర్స్, ఇప్పటికే తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన హక్కులు 120 కోట్లకు అమ్ముడు పోయింది. ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఈ సినిమా హక్కులను అడ్వాన్స్ పద్ధతిలో కైవసం చేసుకున్నారు. ఈ చిత్రంలో భారీ తారాగణం కూడా ఉంది. లేడీ డైరెక్టర్ దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండటం ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. అంతేకాదు ఈ సినిమా ఈ యేడాది విడుదల కాబోతున్న మోస్ట్ అవెయిటెడ్ మూవీ అని చెప్పాలి. మరోవైపు యశ్ విషయానికొస్తే.. నితీష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'రామాయణం'లో రావణాసురుడి వేషం వేస్తున్నాడు. ఈ సినిమా రెండు భాగాలుగా రానుంది. సీతాపహరణం ఘట్టంతో ఈ సినిమా మొదటి భాగం ఎండ్ కానుంది. ఈ సినిమా దీపావళి కానుకగా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. రెండో భాగాన్ని 2027 దీపావళి కానుకగా రిలీజ్ చేయనున్నారు. మొత్తంగా యశ్ సోలో హీరోగా కాకుండా 'రామాయణం' సినిమా ముందుగా విడుదల అవుతుందా.. లేకపోతే 'టాక్సిక్' మధ్యలో ఏదైనా మంచి డేట్ లో రిలీజ్ చేస్తారా అనేది చూడాలి.

# ప్రభాస్ మేకర్స్.. అస్సలు తగ్గే ఆలోచనలోనే లేరా?

ఇప్పటికే ఆ సినిమా షూటింగ్ సుమారు 80 శాతం పూర్తయిందని తెలుస్తోంది. ఇంకా మూడు భారీ యాక్షన్ ఎపిసోడ్లు మాత్రమే చిత్రీకరించాల్సి ఉందట. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ వరుసగా భారీ ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్నారు. ప్రస్తుతం ఆయన లైనప్ లో ఉన్న సినిమాలన్నీ హై బడ్జెట్ పాన్ ఇండియా చిత్రాలే కావడం విశేషం. ఒకవైపు షూటింగ్స్, మరోవైపు రిలీజ్ ప్లానతో మేకర్స్ ఎక్కడా తగ్గకుండా ముందుకు సాగుతున్నట్లు ఇప్పుడు టాక్ వినిపిస్తోంది. నిజానికి.. ఇప్పుడు ప్రభాస్ చేతిలో ఫౌజీ, స్పిరిట్, కల్కి 2, సలార్ 2 వంటి క్రేజీ ప్రాజెక్టులు ఉన్నాయి. వీటిలో ప్రస్తుతం ఫౌజీ, స్పిరిట్ సినిమాల షూటింగ్స్ శరవేగంగా కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ఆ రెండు చిత్రాల మేకర్స్ అనుకున్న షెడ్యూల్ కు కట్టుబడి పని చేస్తున్నారనే టాక్ ఇండస్ట్రీలో వినిపిస్తోంది. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ప్రకటించిన తేదీలకు సినిమాలు ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నారట. దీంతో ప్రభాస్ అభిమానుల్లో ఆనందం నెలకొంది. ముందుగా ఫౌజీ విషయానికి వస్తే.. దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న ఆ చిత్రంపై మంచి అంచనాలు ఉన్నాయి. పీరియాడిక్ టచ్ తో రూపొందుతున్న ఆ సినిమాలో ప్రభాస్ వింటేజ్ లుక్ లో కనిపించనున్నారని సమాచారం. ఇప్పటికే ఆ సినిమా షూటింగ్ సుమారు 80 శాతం పూర్తయిందని తెలుస్తోంది. ఇంకా మూడు భారీ యాక్షన్ ఎపిసోడ్లు మాత్రమే చిత్రీకరించాల్సి ఉందట. అవి పూర్తయితే మొత్తం షూటింగ్ కంప్లీట్ అవుతుందని వినికిడి. ఆ చిత్రంలో యాక్షన్‌తో పాటు ఎమోషనల్ సీన్స్ కూడా ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని యూనిట్ భావిస్తోంది. మిగిలిన భాగాన్ని వేగంగా పూర్తి చేసి 2026 చివర్లో సినిమాను విడుదల చేయాలని మేకర్స్ టార్గెట్ పెట్టుకున్నారు. దసరా సీజన్ ను కూడా టార్గెట్ చేస్తున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇక స్పిరిట్ విషయానికి వస్తే.. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా రూపొందిస్తున్న ఆ చిత్రం కూడా భారీ అంచనాలు సొంతం చేసుకుంది. అర్జున్ రెడ్డి, యానిమల్ వంటి సినిమాలతో సంచలనం సృష్టించిన సందీప్, ఈసారి ప్రభాస్ ను పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా చూపించబోతున్నాడు. దీంతో సినిమాపై ఆసక్తి మరింత పెరిగింది. షూటింగ్ ఇప్పటికే ప్రారంభమైంది. అయితే ప్రభాస్ డేట్స్ విషయంలో కొంత ఇబ్బంది ఉందనే ప్రచారం గతంలో వినిపించింది. అయినప్పటికీ దర్శకుడు వంగా పక్కా ప్లానింగ్ షూటింగ్ ను ముందుకు తీసుకెళ్తున్నట్లు తెలుస్తోంది. సెప్టెంబర్ నాటికి షూటింగ్ మొత్తం పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నారట. ఆ తర్వాత పోస్ట్ ప్రొడక్షన్ పనులపై దృష్టి సారించి, ప్రకటించిన తేదీ అయిన 2027 మార్చి 5న సినిమాను విడుదల చేయాలని నిర్ణయంతో ఉన్నారని సమాచారం. గత కొంతకాలంగా ప్రభాస్ సినిమాలు తరచూ వాయిదాలు పడుతున్నాయి. కానీ ఫౌజీ, స్పిరిట్ విషయంలో మాత్రం పరిస్థితి భిన్నంగా కనిపిస్తోంది. ముందుగానే స్క్రిప్ట్ పనులు పూర్తి చేసి, క్లియర్ ప్లానింగ్ తో షూటింగ్స్ నిర్వహిస్తున్నారని తెలుస్తోంది. ఏదేమైనా ఇప్పుడు ప్రభాస్ సినిమాల విషయంలో ఈసారి మేకర్స్ అస్సలు తగ్గేలా కనిపించడం లేదు. ఫిక్స్ చేసుకున్న షెడ్యూల్ లకు కట్టుబడి, సమయానికి సినిమాలను రిలీజ్ చేయాలనే పట్టుదలతో ముందుకు సాగుతున్నారు. ఇదే కొనసాగితే రాబోయే రోజుల్లో ప్రభాస్ అభిమానులకు వరుస పండుగలు ఖాయం అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరి చూడాలి డార్లింగ్ అప్ కమింగ్ మూవీస్ ఎలాంటి విజయాలు సాధిస్తాయో.



# కందుల సులోచన రాణి మరో రామలచ్చిమి అవుతుందా?

**మలయాళ బ్లాక్ బస్టర్ -ప్రేమమ్-లో కర్లింగ్ హెయిర్‌తో కుర్రకారుని తన మాయలో పడేసి ఇండస్ట్రీ వర్గాల దృష్టిని ఆకర్షించిన భామ అనుపమ పరమేశ్వరన్.**

ఇండస్ట్రీలో కొంత మందిని వరించిన అవకాశాలు దురదృష్టం కొద్దీ కాలం కలిసిరాక, సరైన నిర్ణయం తీసుకోలేక.. తమ వద్దకు వచ్చిన అవకాశాన్ని సరిగ్గా అంచనా వేయలేకపోవడంతో అది వేరే వాళ్ల చెంతకు చేరడం..బ్లాక్ బస్టర్ హిట్‌తో పాటు మంచి పేరుని తీసుకురావడం జరుగుతూ వుంటుంది. గత కొన్ని దశాబ్దాల కాలంగా టలీవుడ్‌లో ఇలాంటి పరిస్థితుల్ని ఎదుర్కొన్న హీరోలు ఉన్నారు. హీరోయిన్‌లు ఉన్నారు. అయితే అలాంటి ఓ అద్భుతమైన అవకాశాన్ని చేజార్చుకుని ఆ తరువాత ఫీలైన హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్. మలయాళ బ్లాక్ బస్టర్ -ప్రేమమ్-లో కర్లింగ్ హెయిర్‌తో కుర్రకారుని తన మాయలో పడేసి ఇండస్ట్రీ వర్గాల దృష్టిని ఆకర్షించిన భామ అనుపమ పరమేశ్వరన్. కేరళ కొట్టాయంలోని సీఎంఎస్ కాలేజీలో చదువుకున్న ఈ సోయగం -ప్రేమమ్- సినిమాతో నటిగా అరంగేట్రం చేసింది. ఆ క్రేజ్‌తోనే -అ ఆ- సినిమాతో టాలీవుడ్‌లోకి ప్రవేశించింది. తెలుగు రీమేక్ -ప్రేమమ్-, శతమానం భవతి, ఉన్నది ఒకటే జిందగీ వంటి సినిమాల్లో చక చకా అవకాశాల్ని దక్కించుకుని తెలుగులో హీరోయిన్‌గా మంచి పేరు తెచ్చుకుంది. అదే టైమ్‌లో అనుపమకు దక్కిన భారీ అండ్ క్రేజీ ఆఫర్ -రంగస్థలం-. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా సుకుమార్ తెరకెక్కించాలని ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులోని అచ్చతెలుగు పల్లెటూరి అమ్మాయి రామలచ్చిమి క్యారెక్ట్ చేయగల నటి కోసం అన్వేషిస్తున్నారు. ఆ టైమ్‌లో ఈ క్యారెక్టర్ కోసం అనుపమ అయితే ఫ్రెష్‌గా ఉంటుందని భావించి తనని హీరోయిన్‌గా రామలచ్చిమి పాత్ర కోసం ఫైనల్ చేసుకున్నారు. లుక్ టెస్ట్ కూడా పూర్తి చేశారు. అయితే ఇది తనకు మరీ హెవీ అవుతుందని భావించిందో తెలియదు కానీ ఫైనల్‌గా ఆ సినిమాని, రామలచ్చిమి క్యారెక్టర్‌ని మిస్ చేసుకుంది. దాంతో వేరే ఆప్షన్ కోసం వెతికిన సుకుమార్ ఫైనల్‌గా సమంతని ఫిక్స్ చేసుకున్నారు. పక్కా పల్లెటూరి యువతిగా సమంత కనిపించిన తీరు, క్యారెక్టర్‌లో ఒదిగిపోయిన తీరు అందరిని ఆకట్టుకుంది. సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయింది. సమంతకు మంచి పేరొచ్చింది. ఆ తరువాత అనుపమ మంచి క్యారెక్టర్, బ్లాక్ బస్టర్ సినిమాని అనవసరంగా మిస్ చేసుకున్నానని ఫీల్ అయింది. ఇప్పుడు అచ్చం అదే మేకోవర్‌తో సాగే పల్లెటూరి యువతి పాత్రలో నటిస్తోంది. అదే -భోగి-. శర్వానంద్ హీరోగా సంపత్ నంది ఈ మూవీని రూపొందిస్తున్నారు. ఇందులో అనుపమ పరమేశ్వరన్ కందుల సులోచన రాణి క్యారెక్టర్‌లో నటిస్తోందని టీమ్ ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. -రంగస్థలం-లో అనుపమ ఎలాంటి వేషధారణతో సాగే క్యారెక్టర్‌ని మిస్ చేసుకుందో అలాంటి పాత్రని పోలిన పాత్రలో కనిపించనుండటం గమనార్హం. అనుపమ ఫస్ట్ లుక్ చూసిన వారంతా -రంగస్థలం-లో పోగొట్టుకుంది -భోగి-తో దక్కించుకుంటోందని కామెంట్‌లు చేస్తున్నారు. అనుపమ లుక్ చూస్తుంటే రాబలచ్చిమిని గుర్తు చేసేలా ఉందని కామెంట్‌లు వినిపిస్తున్నాయి.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559